0933520440
09305978486
09794359502
PRAYAG TEERTH PUROHIT
KRISHNA SHASTRI
AND HIS SON
ORGD : BY BHAIYAN SHASTRI (BABU GARU)
32, Daragani Near Police station PRAYAGARAJ.
GANGARAM PRABHAULALJI & SONS

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారము

Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 53 విశాఖపట్నం, 01 డిశంబరు 2023 శుక్రవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

బిజెపి ఎంపీ జీవీఎల్ ఆధ్వర్యంలో విశాఖపట్నం జిల్లాలో దివ్యాంగులకు ఉచిత ఉపకరణాల పంపిణికి విశేష స్పందన

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): బిజెపి ఎంపీ జీవీఎల్ నరసింహారావు గారి నేతృత్వంలో ఎలిమ్ కో సంస్థ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం విశాఖపట్నం జిల్లాలోని వివిధ నియోజకవర్గాల్లో రోజుకు ఒక నియోజకవర్గంలో దివ్యాంగులను గుర్తించి వారికి డాక్టర్లు బృందంచే పరీక్షలు జరిపి వారికి అవసరమైన ఉపకరణాల పంపిణీ కార్యక్రమానికి దివ్యాంగుల నుండి, సామాన్య ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. రాజకీయాలకు అతీతంగా వివిధ ప్రాంతాల నుండి, వివిధ పార్టీల నుండి స్థానిక కార్పొరేటర్లు మరియు ఎమ్మెల్యేలు సైతం ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. సుమారుగా 50వేలకు పైగా విశాఖ పార్లమెంట్లో దివ్యాంగులు ఉండే అవకాశం ఉండని ఒక అంచనాగా ఉన్న నేపథ్యంలో ఇప్పటివరకు ఈ కార్యక్రమం జరిగిన ప్రతి నియోజకవర్గంలోనూ రోజుకి సుమారు 700 నుండి 1000 మంది దాకా దివ్యాంగులు పాల్గొని వారి యొక్క వివరాలను అందజేయడం జరిగింది. జీవీఎల్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం యొక్క

(మిగతా 2లో)

తుఫాను దిశ ఏపీ వైపే

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆగ్నేయ బంగాళా ఖాతం పై అల్పపీడనం కేంద్రకృతమై ఉంది. అల్పపీడనం వచ్చే 24 గంటల్లో పశ్చిమ వాయువ్యదిశగా పయనిస్తుంది. బలపడి ఆగ్నేయ బంగాళాఖాతంలో వాయుగుండంగా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ ప్రకటించింది. వాస్తవానికి ఈ రోజే వాయుగుండం గా అల్పపీడనం బలపడాల్సి ఉంది. కానీ వాయుగుండం గా మారెందుకు మరి కొంత సమయం బట్టి అవకాశం ఉంది. వాయుగుండం గా మారిన తర్వాత తుఫాను దిశా తాకే ప్రాంతంపై ఖచ్చితంగా ఓ అంచనాకు వచ్చింది వాతావరణ శాఖ. ప్రస్తుతం ఉన్న అంచనా ప్రకారం బంగాళాఖాతంలో ఏర్పడే తుఫాను కారణంగా ఆంధ్రప్రదేశ్ పై తీవ్ర ప్రభావం చూపి భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేస్తోంది.

4వ తేదీ నాటికి ఉత్తర తమిళనాడు దక్షిణ కోస్తా సమీపంలోకి తుఫాను..

అల్పపీడనం వాయుగుండంగా మారిన తర్వాత.. పశ్చిమ-వాయువ్య దిశగా కదులుతుంది. క్రమంగా బలపడి తీవ్ర వాయుగుండంగా మారుతుంది. ఆ తరువాత డిసెంబర్ మూడో తేదీకి నైరుతి బంగాళాఖాతంలో తుఫానుగా మారుతుందని తాజా అంచనా ప్రకారం వాతావరణం శాఖ ప్రకటించింది. ఆ తర్వాత ఈ తుఫాను వాయువ్య దిశగా పయనించి ఉత్తర తమిళనాడు, దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరానికి 4వ తేదీ తెల్లవారుజామునకు చేరుకుంటుందని తెలిపింది వాతావరణ శాఖ.

వాయుగుండంగా మారిన తర్వాతే

(మిగతా 3లో)

నేవీ డే ఏర్పాట్లలో పరిశుభ్రతా పనులు చేపట్టండి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ నగరంలో డిసెంబర్ 4న ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నేవీ డే ఉత్సవాల ఏర్పాట్లలో అవసరమైన విద్యుత్ దీపాలు, పరిశుభ్రత పనులను చేపట్టాలని జివిఎంసి అధికారులకు జివిఎంసి కమీషనర్ సిఎం. సాయికాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. గురువారం

(మిగతా 2లో)

మోదీ VS సోనియా గాంధీ
సండే సెమీఫైనల్స్ లో సైలెంట్ అయ్యేది ఎవరు ?

ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నిల పోలింగ్‌కు తెరపడిపోయింది. ఇప్పటికే నాలుగు రాష్ట్రాల ఫలితాల విషయంలో ఎవరి లెక్కలు వాళ్లు వేసుకుంటున్న రాజకీయ నాయకులు గురువారం జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ విషయంలో ఎవరికి లోచినట్లు వాళ్లు అంచనాలు వేసుకుంటున్నారు. ఇప్పటికే గెలుపు ధీమాపై భుజాలు గుద్దుకుంటున్న నాయకుల విషయంలో ఓటర్లు ఎవరికి తలరాత మారుస్తున్నారో అని ఖచ్చితంగా తేలిపోవడానికి ఆదివారం వరకు టైమ్ ఉంది.

తెలంగాణ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, మిజోరం రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి.

(మిగతా 2లో)

వైసీపీ ప్రభుత్వంపై పురందేశ్వరి కీలక వ్యాఖ్యలు

ఏపీలోని వైసీపీ ప్రభుత్వంపైన ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి కీలక వ్యాఖ్యలు చేసారు. కేంద్ర పథకాలకు రాష్ట్ర పథకాలుగా స్టిక్కర్లు వేసుకుని ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. కేంద్రం ఆయుష్మాన్ భారత్ ద్వారా పేదలకు ఐదు లక్షల రూపాయల వైద్య సాయం అందిస్తోందని పేర్కొన్నారు. ఇటువంటి వాటిపై ప్రజలు అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రజల కోసం కేంద్రం అమలు చేస్తున్న పథకాలు, సంక్షేమం గురించి ప్రజలు తెలుసుకోవాలన్నారు.

ఆరోగ్యశ్రీకి సీఎం నిధులు ఇవ్వకపోవడం వల్ల ఆస్పత్రిలో సేవలు నిలిపి వేస్తున్నారని బీజేపీ ఏపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి పేర్కొన్నారు. విజయవాడలో వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర రథాన్ని దగ్గుబాటి పురందేశ్వరి ప్రారంభించారు. వికసిత్ భారత్ కార్యక్రమం దేశ వ్యాప్తంగా చేస్తున్నామని కేంద్రం అమలు చేసే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రచారం చేస్తామని చెప్పారు. వికసిత్ భారత్ పేరుతో ఏపీలో 50 వ్యాన్‌లతో యాత్ర సాగుతుందన్నారు. ప్రజల కోసం కేంద్రం అమలు చేస్తున్న పథకాలు, సంక్షేమం గురించి ప్రజలు తెలుసుకోవాలన్నారు. ఇళ్లు రాని వారు ఆ వ్యాన్ దగ్గరకు వెళ్లి అవసరమైన సమాచారం తెలుసుకోవచ్చన్నారు.

కేంద్రం ఆయుష్మాన్ భారత్ ద్వారా పేదలకు ఐదు లక్షల రూపాయల వైద్య సహాయం అందిస్తోందని పేర్కొన్నారు. ఇటువంటి వాటిపై

(మిగతా 2లో)

ఆరోగ్యకరమైన ఓటరు జాబితాను రూపొందించాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆరోగ్యకరమైన, తప్పులు లేని ఓటరు జాబితాను రూపొందించాలని జిల్లా కలెక్టర్ డా॥ ఏ.మల్లికార్జున ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, బీఎల్వోలను ఆదేశించారు. జిల్లాలో వచ్చే సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు ఓటరు జాబితా కీలకమని పేర్కొన్నారు. గురువారం ఆయన కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లాలో అందరు ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, బీఎల్వోలతో ఓటరు జాబితా రూపకల్పన, చేరికలు, తొలగింపు, ఎన్నికల జాబితా స్వచ్ఛీకరణ, యువ ఓటర్ల నమోదు, జెండర్ రేషియో, ఈపి రేషియో, ట్రాన్సజెండర్స్, నిరాశ్రయ ప్రజలను ఓటర్లుగా నమోదు, ఎన్నికల ఫిర్యాదులు తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటరు జాబితా రూపకల్పనలో ఎక్కడ కూడా ఎలాంటి పొరపాట్లు ఉత్పన్నం కాకుండా పకడ్బందీగా రూపొందించాలని సూచించారు. చనిపోయిన వారి దరఖాస్తులకు సంభంధించిన ఫిర్యాదులకు అస్కారం లేకుండా జాగ్రత్తగా పరిశీలించు కోవాలని తెలిపారు. ఓటరు జాబితాకు సంబంధించిన అన్ని రికార్డులను తప్పక నిర్వహించాలని అన్నారు. జిల్లాలో అక్టోబర్ 1, 2023 నాటికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వారికి ఓటు హక్కు కల్పించాలని సూచించారు. నిరాశ్రయులు, ట్రాన్సజెండర్స్‌ను ఓటర్లుగా నమోదు చేయుటకు అవగాహన కల్పించాలని అన్నారు. ఓటర్ల జాబితాలో ఉన్న లాజికల్ పొరపాట్లు, డెమొగ్రాఫికల్ పొరపాట్లను పూర్తి స్థాయిలో సవరించాలని అధికారులను ఆదేశించారు.

ఒకే డోర్ నెంబరులో 10 ఓట్ల కంటే ఎక్కువ ఉన్న

(మిగతా 2లో)

దక్షిణనియోజకవర్గ ప్రజల అభిమానాన్ని గుండెల్లో దాచుకుంటాం!

కలెక్టరేట్, (విశాఖ సమాచారమ్): తనను, తన కుటుంబాన్ని ప్రాణ సమానంగా అభిమానించి ఆదరిస్తున్న విశాఖ దక్షిణ నియోజకవర్గ ప్రజలను ఎప్పటికీ తమ గుండెల్లో దాచుకుంటామని విశాఖ దక్షిణ నియోజకవర్గ జనసేన సీనియర్ నాయకుడు, జివిఎంసి 32వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు భావోద్వేగంతో పేర్కొన్నారు. గురువారం అల్లిపురంలోని వారి స్వగృహ మందు జరిగిన అతని జన్మదినోత్సవం సందర్భంగా పలు కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో పందలాది మహిళలకు వస్త్రదానం, వేలాది మందికి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తనపైన, తన కుటుంబంపైన ఆదరాభిమానాలు చూపిస్తున్న దక్షిణ నియోజకవర్గ ప్రజలకు తానెంత చేసినా తక్కువేనని, వారి అభిమానాన్ని గుండెల్లో దాచుకుంటామని ఉద్వేగంగా అన్నారు. ఈ కార్యక్రమానికి విశాఖ ఉత్తర నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జి పసుపులేటి ఉషాకిరణ్, విశాఖ దక్షిణ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి గండి బాబ్జీ తదితర ప్రముఖులు హాజరై, విశాఖ దక్షిణ నియోజక వర్గ ప్రజలకు కందుల నాగరాజు చేస్తున్న సేవలను కొనియాడి, ఆయన్ను ఘనంగా సన్మానించారు. అనంతరం కందుల నాగరాజు మాట్లాడుతూ భగవంతుని దయ వల్ల తాను స్థాపించిన కేఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా చాలా సంవత్సరాల నుంచి రాజకీయాలకు, కుల మతాలకు అతీతంగా విశాఖ దక్షిణ నియోజకవర్గంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నా మన్నారు. ఇంతవరకు తమ చారిటబుల్ సంస్థ ద్వారా పలువురు పేద మహిళలకు బంగారు తాళి బొట్లు పంపిణీ చేశామన్నారు. చాలా మంది ఏకలాంగులకు ట్రై సైకిళ్లు అందించామన్నారు. చాలా మంది పేదలకు తోపుడు బండ్లు పంపిణీ చేశామన్నారు. పేద మహిళలు ఉపాధికోసం కుట్టు మిషన్లు, ఇస్త్రీ

(మిగతా 2లో)

EMPOWERING YOUTH THROUGH EMPLOYMENT
Join for Development
Bringing like minded together..!
NIPUNA
HUMAN DEVELOPMENT SOCIETY
JD Foundation
&
Nipuna Human Development Society
VISAKHA MEGA EMPLOYMENT DRIVE
2nd December, 2023 | 9:30AM Onwards | Visakhapatnam
50+ COMPANIES
4000+ JOBS
Venue
Sanketika Vidya Parishad Engineering College, Behind Cricket Stadium, Ratnagiri Housing Board Colony, Visakhapatnam, Andhra Pradesh
Qualification
10th, 12th, ITI, Diploma Undergraduates, Graduates & Post Graduates
Sectors
IT,ITES,Core, Banking, Retail, Pharma, FMCG
SCAN FOR REGISTRATION
No Registration Fee
Implementing Partner
HELP LINE NUMBERS
8121212873 | 6305821260
HR Co..

జగన్‌తోనే సంక్షేమం అభివృద్ధి : తిప్పల దేవన్ రెడ్డి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): గురువారం 87 వార్డు తిరుమల నగర్ సచివాలయం పరిధిలో, వార్డు ఇంచార్జ్ కోమటి శ్రీనివాస రావు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గాజువాక వైఎస్సార్సీపీ ఇన్‌ఛార్జి తిప్పల దేవన్ రెడ్డి పాల్గొని, పార్టీ జెండాని ఆవిష్కరించారు.

గత నాలుగున్నరేళ్ల వై.యస్.ఆర్.సీ.పీ పాలనలో, తిరుమల నగర్ సచివాలయం పరిధిలో జరిగిన సంక్షేమం, అభివృద్ధిని సూచించే డిజిటల్ డిన్-ప్లే బోర్డును ఆవిష్కరించారు.

సంక్షేమం,అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి వై. యస్. జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని, అందుకే ప్రజలందరూ మళ్ళీ ఆంధ్రప్రదేశ్‌కి జగనే ముఖ్య మంత్రిగా రావాలని కోరుకొంటున్నారని అన్నారు.

తిరుమల నగర్, సచివాలయం పరిధిలో, లిడీ.బీ.టి మరియు నాన్ డీ.బీ.టి ద్వారా 18.5 కోట్లతో సంక్షేమం అందజేయడం జరిగిందని అన్నారు

పార్టీ నాయకులు, సచివాలయం కన్వీనర్స్, వాలంటీర్లు, గృహసారథులు ఇంటింటికి తిరుగుతూ, వై.యస్.ఆర్.సీ.పీ పాలనలో చేపట్టిన సంక్షేమం, అభివృద్ధిని వివరించే బుక్-లెట్లు, కరపత్రాలను అందజేశారు.

ఈ కార్యక్రమంలో గాజువాక మండలం క్లస్టర్-4 జె.సీ.యస్ కన్వీనర్ వాడపల్లి రామచంద్ర రాజు, గాజువాక క్లస్టర్-4, మండల అధ్యక్షులు బొడ్డ గోవింద్, ప్రగడ వెణుబాబు, కొమటి రమాదేవి, ఇర్రిపాతుల ఈశ్వరావు, గుడ్ల శివారెడ్డి, ద్వారపూడి రామారెడ్డి, ప్రగడ శంకరరావు, దుగ్గపు దానప్పలు, బోండా గోవిందరాజు, ఇళ్రాయేలు, లిఖితపూడి శ్రీరామమూర్తి, పల్లెపు మోసెస్, రమేష్ జకారియాస్, సుందరమూర్తి, కాంగ్రేసుల కనకలక్ష్మి, కర్లం లక్ష్మి, బుగిడి రామలక్ష్మి, బొడ్డు సుమంత్, కర్రి అంజి, కాంగ్రేసుల మనోహర్, ఆర్.పీలు, వాలంటీర్లు, గృహ సారథులు, పార్టీ అభిమానులు కార్యకర్తలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యం

కాంగ్రెస్ విశాఖ జిల్లా అధ్యక్షుడు గొంపా గోవిందరాజు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పని చేస్తున్నాము అని

కాంగ్రెస్ పార్టీ విశాఖ జిల్లా అధ్యక్షుడు గొంపా గోవిందరాజు పేర్కొన్నారు. ఆయన దొండ పర్తి లో గల హోటల్ సింకా గ్రాండ్ లో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు.

జీవీఎంసీ పరిధిలో 98 వార్డు కమిటీలు, బీసీ, ఎస్సీ, మహిళా, మైనారిటీ సెల్ వంటి అనుబంధ సంఘాల కమిటీలు చేస్తున్నము అన్నారు. పార్టీ కోసం పని చేసే వారికి ప్రాధాన్యం వుంటుందని ఆయన స్పష్టం చేశారు. గత ఎన్నికల్లో ఉత్తర నియోజక వర్గం నుంచి ఎమ్మెల్యే గా పోటీ చేశాను అని గుర్తు చేశారు. రాహుల్ గాంధీ చేసిన భారత్ జోడో యాత్ర జోష్ తో కేంద్రంలో కాంగ్రెస్ గెలుపు ఖాయం అన్నారు. ఏపికి ప్రత్యేక హోదా ఇస్తాం, స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపుతాం అని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ స్పష్టం చేశారు అని గుర్తు చేశారు. బీజేపీ అందే బాబు జగన్ పవన్ (బీజేపీ) మాదిరిగా తయారు అయ్యింది అని ఎద్దేవా చేశారు.

వైసీపీ హయాంలో విశాఖను రియల్ ఎస్టేట్ రంగంగా మార్చేసారు అని ఆరోపించారు. వైసీపీ మేనిఫెస్టో కి విరుద్ధంగా పాలన సాగుతోంది. రాష్ట్రంలో మద్య నిషేధం దశలు వారీగా పెరుగుతుంది. వైసీపీ నేతలు దోచుకోవడం పనిగా పెట్టుకున్నారు.

దొర్జన్యాలు చేసే వారికి కొత్త మంత్రి పదవులు ఇచ్చారు. వైసీపీ ప్రాంతీయ సమన్వయకర్త వై ఏ నుబ్బారెడ్డి దోచుకోవడమే పనిగా పెట్టుకున్నారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ అదేశానుసారం పోటీ చేస్తానని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఉత్తర నియోజక వర్గం టిడీపీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఎమ్మెల్యే అని మర్చి పోయారు అని ఎద్దేవా చేశారు. నియోజక వర్గం గాలికి వదిలేశారు. వైసీపీ ఉత్తర సమన్వయకర్త కేకే రాజు ప్రజల్లో తిరుగుతున్నారు అని గుర్తు చేశారు. యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎల్. రామారావు మాట్లాడుతూ, డిసెంబర్ 15 నుంచి ప్రజల్లో కాంగ్రెస్ పట్ల ఆకర్షితులయ్యేలా విస్తృతంగా ప్రచారం చేస్తాము. వైసీపీ వై నాట్ 175 కార్యక్రమం పార్టీ బదులు ప్రభుత్వ కార్యక్రమంగా నిర్వహిస్తున్నారు.

ఏపిలో సీఎం జగన్ నియంతృత్వ పాలన చేస్తున్నారు. సచివాలయంలో పార్టీ జెండాలు ఏర్పాటు ప్రజాస్వామ్య విరుద్ధంగా అభివర్ణించారు. ఏపీసి ఉపాధ్యక్షుడు వెంకటేష్, మాట్లాడుతూ, విశాఖ లో పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తున్నము అన్నారు. ఉత్తర, దక్షిణ నియోజక వర్గాల వార్డు కమిటీలు, అనుబంధ సంఘాల ఏర్పాటు జరుగుతుంది అన్నారు. మీడియా సమావేశంలో మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కే. లక్ష్మి, కాంగ్రెస్ నేతలు మహేష్, రామారావు, పోలారావు, భాషా, సింకా, ఉత్తర, దక్షిణ నియోజక వర్గాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఫైబర్ నెట్ కేసులో చంద్రబాబు పిటిషన్ పై విచారణను వాయిదా వేసిన సుప్రీంకోర్టు

ఏపీ ఫైబర్ నెట్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్ పై ఈరోజు సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఈ పిటిషన్‌ను జస్టిస్ అనిరుద్ధ బోస్, జస్టిస్ బేలా ఎం. త్రివేదీల ధర్మాసనం విచారించింది. తదుపరి విచారణను డిసెంబర్ 12వ తేదీకి సుప్రీంకోర్టు వాయిదా వేసింది. 12వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు పిటిషన్‌ను విచారిస్తామని, అంతవరకు చంద్రబాబుపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది.

మరోవైపు ఈ పిటిషన్ పై విచారణ ఈ నెల 9, గత నెల 13, 17, 20వ తేదీల్లో జరిగింది. అయితే, స్కిల్ కేసులో చంద్రబాబు క్వాష్ పిటిషన్ పై తీర్పు వచ్చిన తర్వాత ఈ పిటిషన్‌ను పరిశీలిస్తామని ధర్మాసనం ఇంతకు ముందే తెలిపింది. క్వాష్ పిటిషన్ పై తీర్పు వెలువడక పోవడంతో విచారణను మరోసారి వాయిదా వేసింది.

పంచాంగం

శుక్రవారం 01-12-2023
శోభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం శరదృతువు
కార్తీక మాసం

తిథి : బ. చవితి ప. 03.05
నక్షత్రం : పునర్వసు సా. 05.03
వర్జ్యం : రా. 01.43 ల 03.25

స్థానిక వనరులతో భవన నిర్మాణం

పాడేరు, (విశాఖ సమాచారమ్): జిల్లాలో స్థానికంగా లభ్యమయ్యే వనరులతో భవన నిర్మాణాలు చేపట్టాలని కేంద్ర బొగ్గుగనుల శాఖ అదనపు కార్యదర్శి మరియు నీతి అయోగ్ ప్రభారి అధికారి ఎం. నాగరాజు సూచించారు. జిల్లాలో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు తీరును పరిశీలించ టానికి జిల్లాకు విచ్చేసిన ప్రభారి అధికారి గురువారం కలెక్టరేట్‌లో జిల్లా అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభారి అధికారి మాట్లాడుతూ పాడేరు పర్యటనలో భాగంగా కొండ ప్రాంతాలను పరిశీలించడం గొప్ప అనుభూతిని కలిగించిందని, ఐతే కొండలపై కాంక్రీట్ నిర్మాణాలు ఎక్కువగానే ఉన్నాయని, వాటి స్థానంలో స్థానికంగా లభ్యమయ్యే వనరులతో నిర్మాణాలు చేపడితే బాగుంటుందని సూచించారు. ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన కింద చేపట్టిన రోడ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని కోరారు. భూపరిపాలన, రెవెన్యూ, అటవీ శాఖలు సమన్వయంతో పని చేసి రహదారుల నిర్మాణాలకు అనుమతులు మంజూరు చెయ్యాలన్నారు. ఆదివిధంగా ఐసిడిఎస్, వైద్య ఆరోగ్య శాఖలు సమన్వయంతో పని చేసి మాతృత్వ శిశు మరణాలు తగ్గించాలన్నారు. గర్భవతులు, బాలింతలకు వైద్య సేబ్బంది ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు. గిరిజన ప్రాంతాలలో విద్యా ప్రమాణాలు మరింత మెరుగు పరచి గ్రామీణ, పట్టణ, ప్రాంతాలకు దీటుగా పిల్లల విద్యాభివృద్ధికి చర్యలు తీసుకోవాలన్నారు. వైద్య పరంగా సమన్వయం లేకుండా చూడటంతో పాటు, జబ్బులు సరిగ్గా గుర్తించి తగు చికిత్స అందించటం ముఖ్యమన్నారు. ప్రతి మాతృత్వ శిశు మరణాన్ని విశ్లేషించి మరణానికి తగు కారణాలు గుర్తించి మరణాల నియంత్రంకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

వివిధ యాజమాన్యాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విద్య సంస్థల మధ్య సమన్వయం0 ఉండాలన్నారు. బడి మానేసిన పిల్లలకు అవగాహన కల్పించి వారు పాఠశాలలకు హాజరయ్యేలా చూడాలని కోరిన ప్రభారి అధికారి జాతీయ సగటుతో పోలిస్తే జిల్లాలో బడి మానివేసిన విద్యార్థులు తక్కువగా ఉండటం పట్ల సంతృప్తి వ్యక్త పరిచారు. జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి అవకాశ0 లేదని, మైనింగ్ కూడా లేదని, వాణిజ్య పంటలైన కాఫీ, మిరియాలు సాగు బాగుందని, ఉద్యాన పంటలు కూడా బాగున్నాయని, ఐతే ఉద్యాన పంటలు మరింత విస్తరణ చేయాలని సూచించారు. సమాచార సాంకేతిక వ్యవస్థకు మెరుగుకు సెల్ టవర్ ఏర్పాటు చర్యలను ప్రభారి అధికారి ప్రశంసించారు. స్కిల్ హబ్ ద్వారా చేపట్టిన శిక్షణా కార్యక్రమాలు, ఉపాధి కల్పన గూర్చి ఆరా తీసారు.

ముందుగా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ జిల్లా భౌగోళిక, వాతావరణ పరిస్థితులు, కొత్తగా జిల్లా ఏర్పడిన నుండి చేపట్టిన పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పవర్ పాయింట్ ద్వారా వివరించారు.

సంయుక్త కలెక్టర్ శివ శ్రీనివాసు మాట్లాడుతూ, జిల్లాలో సమస్యలు తెలుసుకొని అధికారులతో సమీక్షించి తగు సలహాలు, సూచనలు అందించటానికి విచ్చేసిన కేంద్ర అదనపు కార్యదర్శికి కృతజ్ఞతు తెలియజేస్తూ జిల్లా అభివృద్ధికి మరిన్ని నిధులు మంజూరు చేస్తారన్న ఆశాభావాన్ని వ్యక్త పరిచారు. ముందుగా జిల్లాకు చేరుకున్న కేంద్ర అదనపు కార్యదర్శి మరియు నీతి అయోగ్ ప్రభారి అధికారి ఎం. నాగరాజును జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మినుములూరు వద్ద స్వాగతం పలికారు. అనంతరం మినుములూరులో సచివాలయం, సైతు భరోసా కేంద్రం పరిశీలించి సంతృప్తి వ్యక్త పరిచారు. తదుపరి కలెక్టరేట్‌కు చేరుకొని కలెక్టరేట్ ఆవరణలో ఉన్న అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

ఈ సమావేశంలో సంయుక్త కలెక్టర్ జే. శివ శ్రీనివాసు, డీఆర్ఓ ఏ అంబేద్కర్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మినర్వా పాఠశాలల్లో ట్రాఫిక్ నిబంధనలు బోధించిన ట్రాఫిక్ సీఐ అశోక్ కుమార్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): 8 9 10 తరగతులలో సుమారు 100 మందికి పైగా విద్యార్థిని విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధన పై అవగాహన కల్పించారు.

ట్రాఫిక్ నిబంధనలపై గురువారం సింహాచలం బ్రాంచ్ మినర్వా పాఠశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించిన పెందుర్తి ట్రాఫిక్ సీఐ అశోక్ కుమార్.ఈ కార్యక్రమంలో అశోక్ కుమార్ విద్యార్థిని, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ తల్లిదండ్రులు హెల్మెట్‌కను అందించడం లేదా కారులో బ్రేకులు పనిచేస్తే మరియు వాహనం యొక్క పత్రాలు ఉన్నట్లయితే మాత్రమే అందులో ప్రయాణించడం వంటి భద్రతపై వారి హక్కుల గురించి వారికి అవగాహన కల్పించారు. అధికారులు వారి విధులను కూడా వారికి వివరించారు - కారులో వెళ్లేటప్పుడు ఎల్లప్పుడూ సీటు బెల్టును బిగించి, జీబ్రా క్రాసింగ్ ద్వారా మాత్రమే రోడ్డు దాటాలి. అదేవిధంగా గత కొన్నేళ్లుగా నగరంలో మరణాలు, రోడ్డు ప్రమాదాల సంఖ్య తగ్గుముఖం పట్టినప్పటికీ వాహనదారులు, పాదచారులు లు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తున్నారని, శిరస్త్రాణం లేకుండా చిన్నారులతో పాటు ద్విచక్రవాహన దారులు హెల్మెట్ ధరించి వెళ్తున్న సందర్భాలు ఇంకా ఉన్నాయని అధికారులు తెలిపారు.

8,9,10 తరగతుల విద్యార్థులు తమ విధులను అర్థం చేసుకోవడానికి మరియు వారి హక్కుల గురించి వారి తల్లిదండ్రులతో మాట్లాడటానికి తగినంత వయస్సు ఉన్నందున కార్యక్రమానికి హాజరయ్యారు.. అధికారులు బాలికలను ఇంటికి తిరిగి వెళ్లి వారి తల్లిదండ్రులకు తెలియజేసే పైనికులుగా మారాలని ప్రోత్సహించారు. స్నేహితులు, కుటుంబాలు మరియు పరిసరాలు ట్రాఫిక్ నియమాలు. ఇప్పటి వరకు తల్లిదండ్రులు తమ పిల్లలకు చేయవలసి నవి మరియు చేయకూడని వాటి గురించి నేర్పుతున్నారు. కానీ ఈ బాలికల ద్వారా, తల్లిదండ్రులు తమ పిల్లల నుండి నేర్చుకోవాలని పోలీసులు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ జి.సోమేశ్వరరావు, స్కూల్ కరస్పాండెంట్ అవినాష్ పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయిలు)

బిజెపి ఎంపీ జీవీఎల్ ఆధ్వర్యంలో విశాఖపట్నం జిల్లాలో దివ్యాంగులకు ఉచిత ఉపకరణాల పంపిణీకి విశేష స్పందన

సామాజిక శాఖ తాను కోరిన వెంటనే దివ్యాంగులకు ఉచిత ఉపకరణాల పంపిణీకి ఆమోదం తెలియజేసి ఈ కార్యక్రమం చేపట్టినందుకు కేంద్ర ప్రభుత్వ సామాజిక శాఖ మంత్రికి మరియు ప్రధాని నరేంద్ర మోడీ గారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈ కార్యక్రమంలో పంపిణీ చేసే ఉపకరణాల అందజేత ద్వారా ఇప్పటివరకు కష్ట సాధ్యమైన దివ్యాంగుల జీవన శైలి మరింత సులభతరం అవుతుందని తద్వారా వారి జీవితంలో గణనీయమైన అభివృద్ధికి ఈ కార్యక్రమం ఉపకరిస్తుందని జీవీఎల్ వ్యాఖ్యానించారు. దీనిపై అన్ని వర్గాల నుండి, ముఖ్యంగా దివ్యాంగుల నుండి మరియు వివిధ పార్టీల నుండి సైతం జీవీఎల్‌కి అభినందనలు తెలువెత్తుతున్నాయి.

నేవీ డే ఏర్పాట్లలో పరిశుభ్రతా పనులు చేపట్టండి

ఆయన ఆర్.కె.బీచ్ రోడ్ లో జరుగబోవు నేవీ డే ఉత్సవాల ఏర్పాట్లను నేవల్ అధికారులు, జివిఎంసి అధికారులతో కలసి పరిశీలించారు.

ఈ పరిశీలనలో ముందుగా నేవల్ అధికారులు మాట్లాడుతూ నేవీ డే ఉత్సవాలకు రానున్న వీక్షకుల వాహనాలను నిలుపుటకు వీలుగా దసపల్లా గ్రౌండ్, ఎ.పి.జి.ఎ.సి. గ్రౌండ్, విశ్వ ప్రియ ఫంక్షన్ హాల్, ఎ.యు. హై స్కూల్ నందు భవన నిర్మాణ వ్యర్థాలను తొలగించి పరిశుభ్రం తీర్చిదిద్దాలని, తాత్కాలికంగా విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని కమిషనర్ ను కోరగా, కమిషనర్ స్పందిస్తూ నేవీ డే రోజున నేవల్ విన్యాసాలను వీక్షించేందుకు విశాఖ నగరానికి ఇతర జిల్లాల నుండి సందర్శకులు, విశాఖ నగర ప్రజలు అధిక సంఖ్యలో ఆర్.కె.బీచ్ కు రానున్నందున, నేవల్ అధికారులు ప్రతిపాదించిన పార్కింగ్ స్థలాలలో భవన నిర్మాణ వ్యర్థాలను తొలగించి పరిశుభ్రపరచాలని, తాత్కాలిక విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని, నేవల్ హౌస్ గల నౌరోజీ రోడ్ లో విద్యుత్ అలంకరణల పనులను చేపట్టాలన్నారు. బీచ్ రోడ్ లో ఏర్పాటు చేసిన ఎంక్లోజర్స్ నందు తాగు నీటిని, టాయిలెట్లను, అందమైన మొక్కలను ఏర్పాటు చేయడానికి ఒక లేబెల్ మ్యాప్ ను సిద్ధం చేయమని సి.సి.పి. సురేష్ ను ఆదేశించారు. రోడ్ల నందు చిన్న చిన్న పాట్ హోల్స్ ను పూర్తి చేయాలని చీఫ్ ఇంజనీర్ పి.రవి కృష్ణ రాజు ను, రోడ్లలో ఎక్కడా వ్యర్థాలు లేకుండా పరిశుభ్ర పనులు చేపట్టాలని, నేవీ డే ఉత్సవాలలో ఎటువంటి లోటుపాట్లు కలుగకుండా తగిన చర్యలు చేపట్టాలని సి.ఎం.ఒ.హెచ్. డాక్టర్ నరేష్ కుమార్ ను ఆదేశించారు.

ఈ పరిశీలన కార్యక్రమములో అదనపు కమీషనర్ డాక్టర్ వై.శ్రీనివాస రావు, జోనల్ కమీషనర్ విజయలక్ష్మి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రత్నాకర రెడ్డి, ఎ.సి.పి.లు రఘునాథ్, వినయ్ కుమార్, ఎ.ఎం.ఒ.హెచ్. చుక్కల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మోదీ VS సోనియా గాంధీ

సిండే సిమ్ముఫైనల్స్ లో సైలెంట్ అయ్యేది ఎవరు ?

తెలంగాణ మినహా మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్ గఢ్, మిజోరం రాష్ట్రాల్లో బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మధ్య గట్టిపోటీ ఉంది. వార్ వన్ సైడ్ అనే లెవల్లో మాత్రం ఎన్నికలు జరగలేదు. నాలుగు రాష్ట్రాల్లో బీజేపీకి కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్ కు బీజేపీ గట్టిపోటీ ఇస్తూనే వచ్చాయి.

అయితే తెలంగాణ విషయంలో బీఆర్ఎస్ కు గట్టిపోటీ ఇవ్వడానికి కాంగ్రెస్ అనేక ప్రయత్నాలు చేసింది. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ఫలితాల పుణ్యమా అంటూ కాంగ్రెస్ పార్టీ ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో ఉచితహామీల జల్లు కురిపించడంతో ఆ పార్టీ ఊపందుకుంది. ఇక తెలంగాణలో అధికార బీఆర్ఎస్ పార్టీకి కాంగ్రెస్ పార్టీ ఉచిత హామీల ఎఫెక్ట్ పడే అవకాశం ఉందని కొందరు రాజకీయ విశ్లేషకులు అంటున్నారు

అయితే కారు జోరు తగ్గదని, కారు టాప్ గేర్ లో వెలుతోందని గురువారం మద్యాహ్నం తెలంగాణ సీఎం కేసీఆర్ కుమారుడు, ఆ రాష్ట్ర ఐటీ బీటీ శాఖా మంత్రి కేటీఆర్ ట్వీట్ చెయ్యడం హాట్ టాపిక్ అయ్యింది. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న తరువాత 10 ఏళ్లు ప్రజలకు చేసిన మంచి పనులే మమ్మల్ని గెలిపిస్తాయని, ఢిల్లీ నుంచి వచ్చి ఉచిత హామీలు ఇచ్చి మళ్లీ విమానంలో ఢిల్లీ వెళ్లిపోయే నాయకుల ఉచిత హామీలను ప్రజలను నమ్మరని బీఆర్ఎస్ పార్టీ నాయకులు అంటున్నారు.

తెలంగాణలో అధికార పార్టీ బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీలు గెలుపు మాదే అని అంటున్నారు. ఇక మధ్యప్రదేశ్, మిజోరం, రాజస్థాన్, ఛత్తీస్ గఢ్ రాష్ట్రాల్లో విజయం మాదే అని ఎవరిపాటికి వాళ్లు చెబుతున్నారు. ఒక అడుగు ముందుకు వేసిన కాంగ్రెస్ ఐదు రాష్ట్రాల్లో విజయం మాదే అంటూ గురువారం మద్యాహ్నం మీడియా ముందుకు వచ్చి ధీమా వ్యక్తం చేసింది. అయితే నాయకుల తలరాతలు మార్చే ఓటరు నాడి తెలుసుకోవడం బ్యాటెల్ బాక్సులకు తప్పా నాయకులకు లేదని త్వరలో తెలుస్తాంది.

వైసీపీ ప్రభుత్వంపై పురందేశ్వరి కీలక వ్యాఖ్యలు

ప్రజలు అవగాహన పెంచుకోవాలన్నారు. కేంద్ర పథకాలకు రాష్ట్ర పథకాలుగా స్టిక్కర్లు వేసుకుని ప్రచారం చేస్తున్నారు చాలా దారుణమన్నారు కేంద్ర పథకాలకు రాష్ట్రప్రభుత్వం ఏవిధంగా స్టిక్కర్లు వేసుకుంటారని ప్రశ్నించారు. నాగార్జున సాగర్ వద్ద కు పోలీసులు సు పంపదం చాలా ఘోరం అన్నారు. నాలుగున్నరేళ్లుగా పట్టించుకోకుండా ఇప్పుడు ఎందుకు హడావుడి ఏం ఆశించి చేస్తున్నారన్నారు. 400మందలల్లో కరవు విలయ తాండవం చేస్తుంటే ప్రభుత్వం ఏం చేస్తోందని ప్రశ్నించారు. ఏపిలో వ్యవసాయ శాఖ మంత్రి ఎవరు అంటే వెతుక్కుంటున్నారని ఎద్దేవా చేసారు.

ఆరోగ్యకరమైన ఓటరు జాబితాను రూపొందించాలి

వాటిని నిశితంగా పరిశీలించాలని సూచించారు. ఓటరు జాబితా సవరణలో భాగంగా ఫారం-8 ద్వారా వచ్చిన ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో నిష్పక్షపాతంగా విచారణ చేయాలన్నారు. ఓటరు జాబితాలో డోర్ నెంబర్ లేకపోవడం, మరణించిన వారి పేర్లు తొలగించకపోవడం, ఫొటోలు కనపించకపోవడం, డబుల్ ఎంట్రీలు, దొంగ ఓట్లు వంటి వాటిపై దృష్టి సారించి ఖచ్చితమైన ఓటరు సర్వే చేపట్టాలన్నారు. 18 ఏళ్లు నిండిన యువతీయువకులకు ఫామ్-6 ద్వారా నూతన ఓటు నమోదు ప్రక్రియ వేగ వంతం చేయాలన్నారు. ప్రత్యేక క్యాంప్‌లు పెట్టి ఎక్కువ మంది యువ ఓటర్లకు అవకాశం కల్పించాలని, కళాశాల్లో చదివే విద్యార్థుల వివరాలను సేకరించి వారందరికీ ఓట్లు ఉన్నాయో లేదో పరిశీలించి తదుపరి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎన్నికల సిబ్బంది అందరూ పూర్తి బాధ్యతతో పని చేయాలని ఆయన అన్నారు. నైట్ షిఫ్టులు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. అదనపు కంప్యూటర్ సిస్టమ్స్ సరఫరా చేయుటకు ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, బీఎల్వోలు క్షేత్ర స్థాయిలో ఎప్పటికప్పుడు ఎలక్షన్ కమిషన్ గైడ్ లైన్స్ పాటిస్తూ స్వచ్ఛమైన ఓటరు జాబితా రూపొందించాలని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కే మోహన్ కుమార్ , ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దక్షిణనియోజకవర్గ ప్రజల అభిమానాన్ని గుండెల్లో దాచుకుంటాం!

పెబ్బెలు తదితరాలు అందించా మన్నారు. ఇంతవరకు చాలాసార్లు మహాఅన్నదానం చేశామన్నారు. చాలా మంది పేదలకు వస్త్రదానం చేశామన్నారు. కరోనా మహమ్మారి ప్రపంచాన్ని వణికించిన రోజుల్లో దక్షిణ నియోజకవర్గంలో చాలా మంది పేదలకు నిత్యావసరాలు, మందులు, శానిటైజర్లు, మాస్కులు పంపిణీ చేశామన్నారు. తన శక్తి మేరకు విశాఖ దక్షిణ నియోజకవర్గ ప్రజల కష్ట సుఖాల్లో అన్ని విధాల ఆదుకోవడానికి తానెప్పుడూ సిద్ధంగానే వుంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొని ఆతనికి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు.

విశాఖ సమాచారమ్

శుక్రవారం 01-12-2023

అంతా మన మంచికే!

ప్రకృతిలో ఎన్నో అందమైన దృశ్యాలు... ఎగురుతున్న సీతాకోకచిలుకను చూస్తే ఎంతో మనోహారంగా ఉంటుంది. దాని వెనక ఒక గొంగళి పురుగు దశ ఉందని అసలు స్ఫురించదు. పరిణామక్రమంలో అన్నీ అలా జరిగిపోతుంటాయి. ప్రకృతి మన కోసం ఎన్నో అందమైన, అద్భుతమైన ప్రయోజనకరమైన ఏర్పాట్లు చేసింది. అంతా మన మంచికే! పుట్టుక మన మంచికే. బతుకు మన మంచికే.

సూఫీ యోగి జలాలుద్దీన్ రూమీ అంటాడు- నేనెక్కడా నష్టపోలేదు. రాయినుంచి చెట్టుగా మారాను. చెట్టునుంచి జంతువుగా మారాను. జంతువు నుంచి మనిషిగా మారాను అని. ప్రకృతిలో మనిషి ఒక భాగం. శరీరంలో మార్పులతోపాటు మనసులో ఆలోచనలు మారాలి. అభిప్రాయాలు మారాలి. అనుభూతి మారాలి. మనిషి మారాలి. భావంలో మార్పే జ్ఞానం. కాయ పండవుతుంది. పండు వేరేగా ఎక్కడినుంచో రాదు. కాయ ఉన్నచోటే పండుగా మారుతుంది.

లంకకు ఆంజనేయస్వామి చేసిన ప్రయాణమంతా శ్రీరాముడు తోడుగా ఉన్నాడు. హనుమ మనసుకి ఒక గొప్ప భావం తోడుగా పెట్టుకున్నాడు. 'ఏం జరిగినా అది అంతా మన మంచికే అని. ఆ భావం అభ్యాసంలో ఉండాలి. లేకపోతే మనిషి కాదు, దేవుడైనా ఇబ్బందులు పడాల్సిందే.

పాండవులు భారమంతా శ్రీకృష్ణుడి మీద వేశారు. నిత్యం ప్రార్థన చేశారు. అరణ్యవాసంలో, అజ్ఞాతవాసంలో ప్రతిక్షణం పరమాత్మను తమ సహచరుడిగా, స్నేహితుడిగా, బంధువుగా భావించి సహాయం పొందారు. వాళ్లకు అంతా మంచే జరిగింది. విజయం వరించింది.

అంతా మన మంచికే అనే భావాన్ని గట్టిగా నమ్మడంతోనే దైవం మీద నమ్మకం పెరుగుతుంది. ప్రతి సంఘటనలో, అనుభవంలో ఎదురయ్యే ప్రతికూలతలు తగ్గి, సానుకూల దృక్పథం పెరుగుతుంది. ఆరోగ్యం బాగా ఉంటుందని పరిశోధకులు చెబుతున్నారు. బీజాక్షరాలతో కూడుకున్న మంత్రాలకు సమానంగా 'అంతా మన మంచికే' అన్న భావన వృద్ధి చేసుకుంటే ఫలం లభిస్తుంది. శాస్త్రజ్ఞుల సూత్రాల్లాగే, జీవన సూత్రాలు కూడా గొప్పవే గొప్ప భావాలతో అవి ముడిపడి ఉంటాయి. బతుకు మారడానికి అవి మెట్లులాగా ఉపయోగ పడతాయి. వాటిని ఆచరించాలి.

'మీరు భగవంతుడిని చూశారా? అని అడిగాడు ఆ యువకుడు. 'నిన్ను చూస్తున్నట్లు చూశాను' అన్నాడు ఆ గురువు. ఆ మాటలు విని పరమానందభరితుడయ్యాడు. మొగ్గలాంటి అతడి జ్ఞానం వికసించి పుష్పమైంది. షికాగో నగరంలో మాట్లాడాడు. అమెరికా ఆశ్చర్య పోయింది... అతడి వాగ్ధాటికి, ఆధ్యాత్మికతకు, దేశభక్తికి, అతడే స్వామి వివేకానందుడు. ఆయన ద్వారా లోకానికి జరిగిన మంచి అందరికీ మంచే. అతడి పుట్టుక భారతదేశానికే మంచి.

మన మనసులోకి గొప్ప భావాలు పుంఖాను పుంఖంగా రావాలి. అన్ని వైపుల నుంచి గొప్పవి, దివ్యమైన భావాలు మనసులోకి రావాలని రుగ్వేదం ప్రతిపాదిస్తోంది.

అందరిలో మంచి ఉంది. చెవులు చిల్లులుపడే శబ్దం కూడా ఓంకార తరంగాల్లోనే ఉంటుంది. ఏ భావాలకు ఆ భావాలు వాటి స్థానంలో అవి గొప్పవే మనం వాటి గొప్పతనాన్ని తెలుసుకుని అభ్యాసం చెయ్యాలి.

విశ్వ ప్రయోజనం నెరవేర్చడానికి మంచి మనిషిగా గొప్ప భావాలతో తలమునకలు కావాలి.

దివ్యత్వానికి మంచి భావమే చక్కటి దారి అని తెలుసుకోవాలి.

దక్షిణ మధ్య రైల్వే

దక్షిణ మధ్య రైల్వే యొక్క టెండరు నోటీసులలోగల వివరములు మా వెబ్‌సైట్: www.scrailtenders.gov.in నందు మాత్రి చూడవచ్చు.

ఈ-వేలం నోటీస్ సం.: జెబిడబ్ల్యు-టేబగిరి-03-2023
తేది: 28-11-2023.

PUB/1391

భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, దక్షిణ మధ్య రైల్వే, విజయవాడ డివిజన్ యందు సైడింగ్ మైనర్ యూనిట్లు (ఎన్‌యుయులు) మరియు బ్రాంచ్ మైనర్ యూనిట్లు (బ్రంయులు) స్థానంలో నిర్వహించుట కొరకు ఫుల్ మరియు సేలింగ్ సర్వీస్ ప్రాథమిక మరియు "సేలింగ్ సర్వీసులు పరిష్కరిస్తూ చేయుట కొరకు" ఈ-వేలం ద్వారా బిడ్‌లు ఆహ్వానించబడినవి. www.ireps.gov.in యొక్క ఈ-ఆక్షన్ టేబిల్ మరియూ లిస్టు ఈ-టెండర్లు అతికించుచున్నారు. ఈ-వేలం షెడ్యూలు దగుక తగిన బిడింగ్. వేలం నందు ఒపగబడు ఆస్తుల వివరములు బిడ్‌లేఅప్‌ఎస్ వెబ్‌సైట్ నందు చూడవచ్చును.

కాంట్రాక్టు తరహా	వేలం యందు ఒపగబడు లాట్‌ల సంఖ్య	వేలం మొదటి వేలం మరియు తేదీలు సమయం
సేలింగ్	(6 ఎన్‌యుయులు) రాజమండ్రి, నిడుదొలు, గూడూరు, యలమంచిలి మరియు భీమవరం టౌన్ రైల్వే స్టేషన్ వద్ద సైడింగ్ మైనర్ యూనిట్లు (ఎన్‌యుయులు)	15-12-2023 11.00గం.బు
సేలింగ్	(02 బ్రంయులు) ఆకివీడు మరియు నెల్లూరు సౌత్ రైల్వే స్టేషన్ వద్ద బ్రాంచ్ మైనర్ యూనిట్లు (బ్రంయులు)	15-12-2023 11.00గం.బు

1. ఈ-వేలంలో పాల్గొని వారు తప్పనిసరిగా డిజిటల్ సర్టిఫికేట్ పొంది ఉండవలసిన.
2. బిడ్డరు స్థితిలోనూరూ ఇదివరకు వారు కరించి లతోలో కన్న యుండి ఎలక్ట్రానిక్ ఆక్షన్ టేబుల్ మార్చుటకు లేదా లతోలేయిను లుమనుంధారుం చేయువలెను.
3. ఈ-వేలం కొరకు బిడ్డరు తన రిజిస్టర్ ఐడి రజిస్టుకు తప్పనిసరి, తద్వారా భారతీయ రైల్వేల యొక్క ఏదైనా రైల్వే డివిజన్ యందు ఏ వేలంలోనైనా పాల్గొనుటకు లోగోతక అర్హతకు లుంటుంది.
4. ఈ-ఆక్షన్‌కు వేలం టైమ్ స్లాట్‌లు పైన ఇచ్చబడిన విధంగా ఈ-ఆక్షన్ టేబుల్ మార్చూలో ఐఆర్‌ఈఎస్ దరఖాస్తు యందు (www.ireps.gov.in) కలవు. దయచేసి గమనించి తదనుగుణంగా వేలం యందు పాల్గొనగలరు.

ఈ-వేలం సందర్భంగా ఐఆర్‌ఈఎస్ పోర్టల్ యందు ఏవైనా ఆటంకములు తలెత్తినచో రైల్వే అధికార యంత్రాంగం బాధ్యత వహించదు. ఐఆర్‌ఈఎస్ దరఖాస్తు (www.ireps.gov.in) యందు పాల్గొ వేలలో ఎడమ నోబుస్‌పై బార్ వద్ద లభించు లెఫ్ట్‌గా సెంబర్ బిడ్ ద్వారా యూజర్ మ్యాన్యువలీను చదివి జర్జర్ లర్జం చేసుకొని ఈ-వేలం విధానం తెలుసుకొని పాల్గొనవలెను.

A1791 సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, విజయవాడ

20 కిలోలీటర్ల వాటర్ ట్యాంక్ కు శంకుస్థాపన చేసిన ఎంపీ

ఈస్ట్ కోస్ట్ రైల్వే

ప్రకటన నెం. eT-Central-WAT-50-2023, తేదీ. 21.11.2023

పని పేరు: వాల్తేరు డివిజన్ యొక్క KK లైన్‌పై కొత్తవలస-కిరండోల్ మధ్యన బరంగాక్సు దొర్లి పడే ప్రదేశములు వద్ద వంతెనలకు రక్షణ పనులు.

సుమారు పని విలువ: ₹ 4,10,41,861.75.
బయానా: ₹ 3,55,200/-. పని పూర్తి చేయు కాలం: 12 (పన్నెండు) నెలలు

మరింత మరింత లేని మరియు సడువరుం: 14.12.2023 తో 1500 గంటలు.

ఇందును సంబంధించి మార్పులే ఆర్డరు ఇచ్చినట్లయి వంబంధించిన పోర్టు/ కొలియర్/ ప్రస్తుత్ లేదా స్థలమును తమ సంస్థ లేదా సొంత్ పైన, పనులందలో అందుబట్టు పనులన్నిటికి లంగీకరించుచున్నది. అట్టి అన్ని మార్పులతో అర్థవు చెప్పుటకు కాబట్టి దరఖాస్తుదారులు మరియు ఎలాంటి ఎంటీంక్ లేకుండానే తిరస్కరించబడినవి.

పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరుకు దాఖల్చుకుమించుట్టుతో పాటు www.ireps.gov.in వెబ్‌సైట్ నందు లభ్యమవుతుంది. మరిన్ని వివరములకు ఈ టెండరుకు సంబంధించిన మార్పులు/సవరణలు కోసం టెండరు ముగింపు తేదీకి 10 (పది) రోజులు ముందుగా ఈ టెండరును మరొకసారి చూడవలసినదిగా సంప్రతించుచున్నది.

డివిజనల్ రైల్వే మేనేజర్ (ఇంజనీరింగ్), వాల్తేరు

PR-823/O/23-24

(మొదటి పేజీ తరువాయి)

తుఫాను దిశ ఏపీ వైపే

తుఫాను దిశపై స్పష్టత..!

అల్పపీడనం వాయుగుండంగా మారిన తర్వాత.. కదిలే దిశను బట్టి తుఫానుపై ఖచ్చితమైన స్పష్టత వస్తుందని వాతావరణ శాఖ నిపుణులు అంటున్నారు. వేరువేరు వాతావరణ సంస్థల ప్రిడిక్షన్స్ ఒక్కొటి ఉన్నప్పటికీ.. భారత వాతావరణ శాఖ ప్రస్తుతమున్న అల్ప పీడన గమనాన్ని నిశితంగా పరిశీలిస్తుంది. క్రమంగా అంచనాలు మారుతున్న నేపథ్యంలో.. అల్పపీడనం వాయుగుణంగా మారిన తర్వాతనే.. తుఫాను దిశ తాకే ప్రాంతాన్ని కచ్చితంగా అంచనా వేసి ప్రకటిస్తుందని అంటున్నారు. తుఫాను ప్రభావం ఏపీ పై ఖచ్చితంగా ఉంటుందని.. చాలా చోట్ల భారీ వర్షాలకు ఆస్కారం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ఇప్పటికే రైతులకు అలర్ట్ కూడా జారీ చేసింది. కోతకు వచ్చే పంటను కోసి చక్కబెట్టుకోవాలని సూచించింది. మరోవైపు మత్స్యకారులకు కూడా.. ఈనెల రెండో తేదీ నుంచి హెచ్చరికలు మొదలవుతాయని చెబుతున్నారు.

మరోవైపు ఉత్తర శ్రీలంక, పరిసర ప్రాంతాలపై ఉన్న ఉపరితల ఆవర్తనం నైరుతి బంగాళాఖాతం, దానికి ఆనుకుని ఉన్న దక్షిణ శ్రీలంక పై సముద్ర మట్టానికి 5.8 కిలో మీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉంది. ఆంధ్రప్రదేశ్ పై తూర్పు, ఆగ్నేయ దిశగా గాలులు వీస్తున్నాయి. దీంతో కొన్నిచోట్ల ఆడపా వర్షాలు కురుస్తున్నాయని పేర్కొంది.

ఎన్నికల నిర్వహణలో సెక్టోరల్ అధికారుల పాత్ర కీలకం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఎన్నికల నిర్వహణలో సెక్టోరల్ అధికారుల పాత్ర కీలకమైనదని జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్ కుమార్ అన్నారు. స్థానిక ఎమ్‌ఆర్‌జీఎ చిల్డ్రన్ ఎరీనాలో సెక్టోరల్ అధికారులు, సెక్టార్ పోలీస్ అధికారులతో ఎన్నికల ప్రక్రియపై జిల్లా రెవెన్యూ అధికారి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్ కుమార్ మాట్లాడుతూ సెక్టోరల్ అధికారులు ఎన్నికల ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్నికలకు సంబంధించిన ప్రతి అంశాన్ని సెక్టార్ అధికారులు సీరియస్‌గా తీసుకొని పని చేయాలన్నారు. ఎన్నికల నజావుగా నిర్వహించడంలో సెక్టోరల్ అధికారుల పాత్ర చాలా ముఖ్యమని అన్నారు. సెక్టోరల్ అధికారులు తమ పరిధిలోని ప్రతి పోలింగ్ స్టేషన్ సందర్శన చేయాలని, పోలింగ్ స్టేషన్లపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్ని కల ప్రక్రియపై, పోలింగ్ కు ముందు, పోలింగ్ సందర్భంలో, పోలింగ్ తర్వాత చేయాల్సిన విధుల గురించి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా సెక్టోరల్ అధికారులు, సెక్టార్ పోలీస్ అధికారులకు అవగాహన కల్పించారు.

ఓటు వేయడానికి వచ్చే ఓటర్లకు స్వేచ్ఛా వాతావరణం కల్పించి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేటట్లు చూడాల్సిన బాధ్యతను తీసుకోవాలన్నారు. రూట్ మ్యాప్, సెక్టార్ మ్యాపు సంబంధిత తహసీల్దార్‌ను సంప్రదించి తయారు చేసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో సెక్టోరల్ అధికారులు, సెక్టార్ పోలీస్ అధికారులు, ఎన్నికల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఉక్కు సత్యాగ్రహం సినిమాను ఆదరించండి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ 'విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు' నినాదంతో ఉక్కు సత్యాగ్రహం సినిమా నిర్మించినట్టు నిర్మాత దర్శకుడు సత్యారెడ్డి తెలిపారు. గురువారం స్థానిక ఆనంద్ రెసిడెన్సిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 24న ప్రజా గాయకుడు గద్దర్ కుమార్తె వెన్నెల బస్సు యాత్రను ప్రారంభించారని తెలిపారు. శ్రీకాకుళం వరకు ఇది కొనసాగుతుందని ఆయన చెప్పారు. 37 మంది ప్రాణ త్యాగాలు, లక్షలాదిమంది ఉద్యమ ఫలితంగా విశాఖ ఉక్కు కర్మాగారం ఏర్పాటు అయిందని అటువంటి కర్మాగారాన్ని ప్రైవేటు పరం చేయాలనే విధానాన్ని వ్యతిరేకిస్తూ చిత్రాన్ని నిర్మించడం జరిగిందన్నారు. ప్రజా గాయకుడు గద్దర్ నటించిన ఆఖరి చిత్రమని ఆయన గళాన్ని ఈ సినిమాలో ప్రేక్షక దేవుళ్ళు వింటారని ఆయన అన్నారు. ఈ సినిమాకి సుద్దాల అశోక్ తేజ, గోరటి వెంకన్న రాసిన గీతాలు హైలెట్‌గా ఉంటాయని ఆయన చెప్పారు. తను కథా, స్క్రీన్ ప్లే, నిర్మాత దర్శకత్వం నిర్వహించానని తెలిపారు. అంతేగాక సినిమాలో ప్రధాన పాత్రలో కథానాయకుడిగా నటించినట్టు వివరించారు. సినిమాలో వైసిపి ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, ఎంవివి సత్యనారాయణ, కండక్టర్ ఝాన్సీ, అనకాపల్లి బెల్లం రుచుల అధినేత శ్రీనివాస్, ఉక్కు ఫ్యాక్టరీ భూ నిర్వాసితులు, జేఏసీ నేతలు, స్థానిక కళాకారులు చిత్రంలో నటించారని ఆయన తెలిపారు. జనం ఎంటర్‌టైన్మెంట్స్ బ్యానర్ పై తెలుగు సేన ఆధ్వర్యంలో చిత్ర నిర్మాణం జరిగిందని, ప్రయత్నాన్ని, చిన్న సినిమాలను ప్రేక్షక దేవుళ్ళు ఆదరించాలని ఆయన కోరారు. సమావేశంలో సినిమా కో డైరెక్టర్ రంగనాథ, అనకాపల్లి బెల్లం రుచులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎంజిఆర్ చెన్నై సెంట్రల్-భువనేశ్వర్ (06073-06074) మధ్య ప్రత్యేక రైళ్లు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రైలు నెం. 06073 డాక్టర్ ఎంజిఆర్ చెన్నై సెంట్రల్ - భువనేశ్వర్ స్పెషల్ 4 డిసెంబర్-2023 నుండి 29 జనవరి-2024 (సోమవారాలు) వరకు డాక్టర్ ఎంజిఆర్ చెన్నై సెంట్రల్ నుండి 23.45 గంటలకు బయలుదేరుతుంది, ఇది మరుసటి రోజు 11:15 గంటలకు దువ్వాడ చేరుకుని 11.20 గంటలకు బయలుదేరుతుంది. , ఇది విజయనగరం 12.15 గంటలకు చేరుకుని 12.25 గంటలకు బయలుదేరి 18.30 గంటలకు భువనేశ్వర్ చేరుకుంటుంది. (9 పర్యటనలు)

తిరుగు దిశలో రైలు నం. 06074 భువనేశ్వర్ - డాక్టర్ ఎంజిఆర్ చెన్నై సెంట్రల్ స్పెషల్ భువనేశ్వర్ నుండి 5 డిసెంబర్-2023 నుండి జనవరి 30 (మంగళవారం) వరకు 21.00 గంటలకు బయలుదేరుతుంది, ఇది మరుసటి రోజు విజయనగరం చేరుకుని 01.45 గంటలకు మరియు 01 గంటలకు బయలుదేరుతుంది. దువ్వాడ 03:45 గంటలకు మరియు 03.50 గంటలకు బయలుదేరి 15.00 గంటలకు డాక్టర్ ఎంజిఆర్ చెన్నై సెంట్రల్ చేరుకుంటుంది. (9 పర్యటనలు)

స్టాపేజీలు: గూడూరు, విజయవాడ, రాజమండ్రి, సామర్లకోట్, దువ్వాడ, విజయనగరం, పలాస, డాక్టర్ ఎంజిఆర్ చెన్నై సెంట్రల్ మరియు భువనేశ్వర్ మధ్య ఖుర్దా రోడ్.

కూర్పు: 2- 2వ ఏసీ కోచ్‌లు, 2- 3వ ఏసీ కోచ్‌లు, 12- స్లీపర్ క్లాస్ కోచ్‌లు, 2- జనరల్ సెకండ్ క్లాస్ కోచ్‌లు & 2- సెకండ్ క్లాస్ కోచ్‌లు (దివ్యాంగజన్ ఫ్రెండ్లీ)

ప్రత్యేక రైళ్ల సేవల పొడిగింపు

సంబల్పూర్ - ఈరోడ్ - సంబల్పూర్ ప్రత్యేక రైలు (08311/08312)

రైలు నెం.08311 సంబల్‌పూర్-ఈరోడ్ వీక్లీ స్పెషల్ ఎక్స్‌ప్రెస్ రైలు బుధవారం సంబల్పూర్ నుండి 06.12.2023 నుండి 28.02.2024 వరకు (13 ట్రిప్పులు) 10:55 గంటలకు బయలుదేరుతుంది, అదే రోజు 20:43 గంటలకు దువ్వాడ చేరుకుని 20:45 గంటలకు బయలుదేరుతుంది. గురువారం 19.50 గంటలకు ఈరోడ్ చేరుకుంటుంది.

తిరుగు దిశలో రైలు నెం. 08312 ఈరోడ్ - సంబల్‌పూర్ వీక్లీ స్పెషల్ రైలు శుక్రవారం నాడు 08.12.2023 నుండి 01.03.2024 వరకు 13:045 గంటలకు ఈరోడ్‌లో బయలుదేరుతుంది (13 ట్రిప్పులు) మరుసటి రోజు 12:08 గంటలకు దువ్వాడ చేరుకుని బయలుదేరుతుంది. 12:10 గంటలకు మరియు శనివారం 21:15 గంటలకు సంబల్పూర్ చేరుకుంటుంది.

స్టాపేజీలు: ఈ జంట ప్రత్యేక రైళ్లకు బార్‌ఘర్ రోడ్, బలంగీర్, టిట్‌లాఘర్, కేసింగ, మునిగూడ, రాయగడ, పార్వతీపురం, బొబ్బిలి, విజయనగరం జంక్షన్ కొత్తవలస, దువ్వాడ, అంకపల్లి, సామర్లకోట్, రాజమండ్రి, నిడదవూరు, నిడదవూరు, బి. , తెనాలి, చీరాల, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, పెరంబూర్ కాట్పాడీ, జోలార్‌పేట, సేలం, సంబల్‌పూర్ మరియు ఈరోడ్ స్టేషన్‌ల మధ్య.

కూర్పు: 2వ ఏసీ-1, 3వ ఏసీ-3, స్లీపర్ క్లాస్-09, జనరల్ సెకండ్ క్లాస్-3, సెకండ్ క్లాస్ కమ్ లగేజ్/ డిసేబుల్డ్ కోచ్‌లు-2

ఈ ఏడాది దక్షిణ భారతదేశాన ఆంధ్రాలోనే వడ గాలులు ఎక్కువ

విచిత్రంగా నవంబర్‌లో కూడా గతంలో ఎన్నడూ లేని విధంగా భరించలేని స్థాయిలో వేడి గాలులు వీయడం మనందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. దీనికి గల కారణాలను అన్వేషించే పనిలో పడ్డారు సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ అండ్ డౌన్ టు ఎర్త్ కి చెందిన 'ఇండియాస్ అట్లాస్ ఆన్ వెదర్ డిజాస్టర్స్' అనే సంస్థ. దీని నివేదిక ప్రకారం 2023లో అన్ని దక్షిణ భారత రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్‌లోనే అత్యధిక హీట్‌వేవ్ రోజులు నమోదయ్యాయి. ఆంధ్రాతో పోలిస్తే తెలంగాణలో కొన్ని రోజులు వేడిగాలులు తక్కువగా ఉండగా, కర్ణాటకలో కొన్ని రోజులు అసాధారణంగా వేడి వాతావరణం నెలకొంది. ఈ విపరీత వాతావరణ సంఘటనలు ఆంధ్రప్రదేశ్‌లో పలు ప్రాణాలను బలిగొనగా కొన్ని పంటల ఉత్పత్తిపైనా ప్రభావితం చేశాయి. సాధారణంగా ఆంధ్రప్రదేశ్ దక్షిణాదిలో మిగతా రాష్ట్రాలతో పోలిస్తే ఎక్కువ హీట్‌వేవ్‌లకు గురవుతుంటుంది. ప్రతి వేసవిలో ఒకటి లేదా రెండు స్పెల్స్ ఉంటాయి. అయితే గతంలో కంటే భిన్నంగా 2023 రికార్డు స్థాయిలో అత్యధిక ఉష్ణోగ్రతలను చూసింది.

రుతుపవనాల రాక ఆలస్యం పలు కారణాలు

రాష్ట్రంలో విస్తృతంగా విపరీతమైన వడగాల్పులకు కారణాలు అనేకం ఉన్నాయి. ప్రధానంగా రుతుపవనాల రాక ఆలస్యంగా రావడం. దానివల్ల గాలిలో పెరిగిన తేమ ఉష్ణోగ్రత పరిస్థితులను మరింత దిగజార్చాయి. ఈ ఏడాది జనవరి నుంచి సెప్టెంబరు మధ్య 45 రోజుల పాటు ఆంధ్రప్రదేశ్ తీవ్రమైన వాతావరణ పరిస్థితులను ఎదుర్కొంది. ఈ ప్రతికూల వాతావరణ రోజులలో 22 హీట్‌వేవ్ రోజులు ఉన్నాయి. ఇది 2023లో దక్షిణ భారత అన్ని రాష్ట్రాల్లో అత్యధికం కావడం ఇప్పుడు ఆందోళన కలిగిస్తోంది. పొరుగున ఉన్న తెలంగాణలో 2023లో 13 హీట్‌వేవ్ రోజులు నమోదయ్యాయి. అయితే కర్ణాటకలో నాలుగు రోజులు అసాధారణంగా వేడి వాతావరణం నమోదైంది.

దేశం అంతటా అత్యధిక ఉష్ణోగ్రతలు

భారతదేశంలో జనవరి నుండి సెప్టెంబరు వరకు 273 రోజులలో 235 రోజుల్లో తీవ్రమైన వాతావరణ సంఘటనలను చవిచూసింది. గత ఏడాది 241 రోజులతో పోలిస్తే ఇది కాస్త తక్కువే కానీ ఈ ఉష్ణోగ్రతతో చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారు ఆంధ్రప్రదేశ్ ప్రజలు. మధ్యప్రదేశ్‌లో అత్యధికంగా 138 రోజులు అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. దీని తర్వాత స్థానాల్లో ఉత్తరప్రదేశ్ లో 113 రోజులు, హిమాచల్ ప్రదేశ్ లో 112 రోజులు అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

రాష్ట్రంలో తగ్గుముఖం పట్టిన చలిగాలులు

ఒకవైపు సాధారణం కంటే అత్యధిక ఉష్ణోగ్రతతో హీట్ వేవ్ పెరుగుతున్న ఆంధ్రప్రదేశ్‌లో చలి రోజుల సంఖ్య కూడా తగ్గుముఖం పట్టడం విశేషం. 2022వ సంవత్సరంలో ఒక్కరోజు మాత్రమే పూర్తి స్థాయిలో చలిగాలులు నమోదయ్యాయి. ఇది ఆంధ్రప్రదేశ్ లో గత 12 ఏళ్లలో కనిష్టం. ఈ నవంబర్‌లో కూడా ఇలాంటి పరిస్థితులు నెలకొని శీతాకాలంలో సాధారణ ఉష్ణోగ్రతల కంటే ఎక్కువగా నమోదవుతున్నాయి.

ఈ విపరీతమైన ఉష్ణోగ్రతలతో ఆంధ్రప్రదేశ్‌లో 45 మంది ప్రాణాలు కోల్పోయారు. మరోవైపు 9,000 హెక్టార్లలో పంటలు దెబ్బతిన్నాయి. కోస్తా తీర రాష్ట్రంగా ఉన్నందున..ఆంధ్రప్రదేశ్ లో చోటు చేసుకుంటున్న వాతావరణ మార్పులు పంటల ఉత్పత్తులపైనా చాలా హాని చూపిస్తాయి. ప్రతి వేసవిలో ఒకటి లేదా రెండు హీట్‌వేవ్ స్పెల్ లు అత్యధిక ఉష్ణోగ్రతలను నమోదు చేస్తుండగా ముఖ్యంగా మే నెల సెకండ్ ఆఫ్ లో ఒక స్పెల్ వారం పాటు ఉంటుంది. గత దశాబ్ద కాలంలో దేశంలోనే అత్యధికంగా వడదెబ్బ వల్ల ఏపీ లో మృతుల సంఖ్య పెరిగింది.

రాష్ట్రంలో భిన్నమైన ఉష్ణోగ్రతలు

2023 జూన్‌లో రాష్ట్రంలో రికార్డు ఉష్ణోగ్రతలు నమోదవడంతో పూర్తిగా భిన్నమైన దృశ్యం ఆవిష్కరింపబడింది. ఉదాహరణకు వాల్తేరు సెంటర్ లో ఈ ఏడాది జూన్ 10న 43.4 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదు అయింది. ఇది వైజాగ్ నగరంలో ఆల్ టైమ్ రికార్డు. అత్యధిక గరిష్ట ఉష్ణోగ్రత 1978 లో నమోదైన 42 డిగ్రీల సెల్సియస్‌ని అధిగమించింది. జూన్ 17న శ్రీకాకుళంలోని ఎచ్చెర్లలో ఈ సీజన్‌లో అత్యధికంగా 46.8 డిగ్రీల సెల్సియస్ నమోదైంది.

జూన్‌లో హీట్‌వేవ్ పరిస్థితులతో విద్యాసంస్థలు కొత్త విద్యా సంవత్సరం ప్రారంభాన్ని సైతం వాయిదా వేయవలసి వచ్చింది. ప్రతికూల వాతావరణం కారణంగా వేసవి సెలవుల తర్వాత తిరిగి తెరిచినా చాలా రోజుల తర్వాత కూడా రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలను కొద్ది రోజుల పాటు ఉదయం 7:30 నుండి 11:30 వరకు మాత్రమే నిర్వహించింది.

ఆంధ్రా యూనివర్శిటీ వాతావరణ, సముద్ర శాస్త్ర మాజీ విభాగాధిపతి ప్రొఫెసర్ ఒఎస్‌కే రాయ్ భాను కుమార్ టివీ9 తో మాట్లాడుతూ గత ఎనిమిదేళ్లు భూమిపై అత్యంత అత్యధిక ఉష్ణోగ్రతలు కలిగిన సంవత్సరాలుగా నమోదయ్యాయన్నారు. గ్లోబల్ వార్మింగ్ కారణంగా ఉష్ణోగ్రతలు వేగంగా పెరుగుతున్నాయనీ, గ్లోబల్ వార్మింగ్ వాస్తవాన్ని అర్థం చేసుకుని తదనుగుణంగా వ్యవహరించాల్సిన సమయం ఇదన్నారు ప్రొఫెసర్ భాను కుమార్ అన్నారు.

54వార్డులో పేలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ ఉత్తర నియోజకవర్గం 54వార్డు జ్యోతి నగర, లక్ష్మీనగర్, మహారాణి వీధి, సూర్య నగర్లో 2కోట్ల 14లక్షల 50వేల రూపాయల వ్యయంతో బీటీ రోడ్లు, సీసీ రోడ్లు, వి.ఆర్ సీసీ డ్రైన్లు మరియు పలు అభివృద్ధి పనుల కోసం జ్యోతి నగర్లో శంకుస్థాపన కార్యక్రమం స్థాండింగ్ కమిటీ మెంబర్ చల్లా రజిని ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా నగర మేయర్ హరివెంకట కుమారి, విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నేడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు పాల్గొని కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ వేణుగోపాల్, ఈఈ మచ్చిరాజు, డీఈ భరణి, ఏఈ రత్నాకర్, మండల ఇన్చార్జ్లు జి.వి రమణి, కృష్ణారావు మాస్టర్, అమర్ రెడ్డి, 54వార్డు నాయకులు చిరంజీవి, నారాయణరెడ్డి, రమణారెడ్డి, అచ్చుతరావు, ప్రసాద్, వెంకటేష్, రాంబాబు, శ్రీను, శంకర్, నాగరాజు, మారన్న, మోహన్, రమేష్, దంతేశ్వరరావు, హరినాథ్ రెడ్డి, జగదీశ్, దిలీప్, సచివాలయం కన్వీనర్లు, కార్యకర్తలు, మహిళలు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

పాయకరావుపేట పోలీస్ స్టేషన్లో జిల్లా ఎస్పీ

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): వార్షిక తనిఖీల్లో భాగంగా నవంబరు జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ పాయకరావుపేట పోలీసు స్టేషను సందర్శించి, స్టేషను ప్రాంగణం, ప్రాపర్టీ రూం, రిసెప్షన్ పరిశీలించి, స్టేషను రికార్డులు, సిడి ఫైల్స్ తనిఖీ చేశారు.

వార్షిక తనిఖీ సమయంలో పాయకరావుపేట సిఐ పి.అప్పలరాజు, ఎస్సైలు రమేష్, జోగారావు మరియు ఇతర పోలీసు సిబ్బంది హాజరుగా ఉన్నారు.

127 సచివాలయంలో వై ఎ.పి.నీడ్స్ జగన్



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖపట్నం 127 సచివాలయంలో వై ఎ.పి. నీడ్స్ జగన్ ప్రోగ్రాం జరిగింది. 26 వ వార్డు ఇన్చార్జి పిలా వెంకటలక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొని సమావేశమయ్యారు.ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది వార్డు కన్వీనర్లు, తదితరులు పాల్గొన్నారు.

లోక్ సభ మాజీ సభ్యులు మాగుంట సుబ్బరామిరెడ్డి వర్ధంతి నేడు



మాగుంట సుబ్బరామిరెడ్డి బాలాజీ గ్రూప్ స్థాపకుడు. మద్యం డిస్ట్రిబ్యూటర్. మాగుంట సుబ్బరామిరెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉచిత మంచినీటి సరఫరా చేశారు.

1986-88లో సారా సిండికేట్ మాగుంట సుబ్బరామి రెడ్డి ఆధీనంలో ఉండేవి.

మాగుంట సుబ్బరామిరెడ్డి 1947 నవంబర్ 26న నెల్లూరు జిల్లాలో జన్మించారు . ఇతని తండ్రి మాగుంట రాఘవరెడ్డి. సుబ్బరామిరెడ్డి కర్నాటక రాష్ట్రం తుమకూరులో ఇంజనీరింగ్ చదువుతూ మధ్యలో ఆపేశారు. 1967 ఫిబ్రవరిలో ఇతనికి పార్వతితో వివాహం జరిగింది. వీరికి ఒక కుమారుడు (మాగుంట విజయ్‌రెడ్డి), ఒక కుమార్తె ఉన్నారు.

ఇతడు కాంగ్రెస్ (ఐ) తరపున ఒంగోలు లోకసభ నియోజకవర్గం నుండి 1991 సాధారణ ఎన్నికలలో పోటీ చేసి గెలుపొందారు. 1991 నుండి 1996 వరకు లోకసభ సభ్యుడిగా పార్లమెంటులో ప్రాతినిధ్యం వహించారు. ఈయన నెల్లూరులోని రంగనాథస్వామి ఆలయానికి ట్రస్టీగా ఉన్నారు. మద్రాసులోని కళాసాగర్ సంస్థకు ఉపాధ్యక్షుడిగా పనిచేశారు. పేదలకు ఉచిత మంచినీటి సరఫరా, ఆలయ నిర్మాణాలు, బలహీన వర్గాలకు కమ్యూనిటీ హాళ్ళు, కళ్యాణ మండిరాల నిర్మాణాలు వంటి సేవా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఉదయం దినపత్రికను కొన్నాళ్ళు నడిపారు. వీరు డిసెంబర్ 1,1995న మృతిచెందారు.

డా. జొన్నకూటి ప్రమోద్ కుమార్
పైడిమెట్ట 9490833108.

మహాకవి గురజాడకు ఘన నివాళి

విజయనగరం: మహాకవి గురజాడ అప్పారావు వర్ధంతి సందర్భంగా వివిధ రంగాల ప్రముఖులు గురువారం ఘనంగా నివాళులర్పించారు. గురజాడ సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో ముందుగా కవులు, కళాకారులు, పట్టణ ప్రముఖులు మహాకవి స్వగృహంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేశారు. గురజాడ వాడిన వస్తువులతో స్వగృహం నుంచి గురజాడ కాంస్య విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. మహాకవి రాసిన దేశభక్తి గేయాలను విద్యార్థులు ఆలపించారు. గురజాడ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గురజాడ ఉత్తమ కవితా పురస్కార గ్రహీతలకు ఈ సందర్భంగా సత్కరించారు. కార్యక్రమంలో గురజాడ సాంస్కృతిక సమాఖ్య అధ్యక్షులు పీవి నర్సింహరాజు, ప్రధాన కార్యదర్శి కాపుగంటి ప్రకాష్, కోశాధికారి డాక్టర్ ఎ.గోపాలరావు, గురజాడ కుటుంబ సభ్యులు వెంకటేశ్వరప్రసాద్, ఇందిర, లలిత, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రొంగలి పోతన్న, డాక్టర్ జక్కు రామకృష్ణ, సాలూరు సంతోష్, అల్లంశెట్టి శ్రీనివాసరావు, లోగిశ లక్ష్మునాయుడు, ఈపు విజయకుమార్, మానాప్రగడ సాహితి, రత్నాల బాలకృష్ణ, సూర్యలక్ష్మి, స్వరూప, హిమబిందు తదితర కవులు, కళాకారులు, ప్రముఖులతో పాటు శ్రీ త్యాగరాజ సంగీత నృత్య కళానికేతన్, గురజాడ, సన్ స్కూల్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వై ఏపీ నీడ్స్ జగన్ రెండవ విడత కార్యక్రమం విజయవంతం చేయాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక రింగ్ రోడ్డులో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం సాయంత్రం అనకాపల్లి పట్టణ పార్టీ అధ్యక్షుడు మందపాటి జానకి రామ రాజు ఆధ్వర్యంలోవై ఏపీ నీడ్స్ జగన్ రెండవ విడత కార్యక్రమముపై పార్టీ నాయకులతో సమావేశం జరిగింది. ఏపీ జగన్ నీడ్స్ రెండో విడత కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం ఏమిటో వివరిస్తూ, మా నమ్మకం నువ్వే జగనన్న బోర్డు ప్రారంభముతో ఆ వార్డులో జరిగినటువంటి సంక్షేమ పథకాల ద్వారా ఏ పథకానికి ఎంత ఖర్చు పెట్టారనే వివరాలను బోర్డుపై పొందుపరిచడం, వార్డు ప్రజలతో జగనే మళ్లీ ఎందుకు ఆంధ్రప్రదేశ్‌కి ముఖ్యమంత్రి అవ్వాలి, జగనన్న ఇచ్చే పథకాల అమలు తీరును, జరుగుతున్న అభివృద్ధి పనులు ప్రతి ఒక్కరికి చెప్పడం వంటి కార్యక్రమము ప్రతీ సచివాలయాల పరిధిలో అధిక సంఖ్యలో పార్టీ నాయకులు, కన్వీనర్ లు, గృహ సారథులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలి అని నాయకులు తమ ప్రసంగములో వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైస్సార్సీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్, ఆంధ్రప్రదేశ్ ఇన్లాండ్ వాటర్ వేస్ అథారిటీ చైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్, ప్రముఖ వైద్యులు విష్ణు మూర్తి, జి.రామమూర్తి, నూకాంబికా దేవస్థానం చైర్మన్ కొణతాల మురళి కృష్ణ, పార్టీ జిల్లా కార్యదర్శి జాజుల రమేష్ , రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ శివ, జిల్లా ప్రధాన కార్యదర్శి సూరిశెట్టి రమణ అప్పారావు, గుడి చైర్మన్ లు కేయం నాయుడు, సకలా గోవింద్, ఆళ్ళ నాగేశ్వరరావు, మాజీ కౌన్సిలర్లు దాడి నారాయణ రావు, నడిశెట్టి మధు, దాడి బోగలింగం, విళ్లూరి శివ సూరి, వేగి త్రినాథ్, బుద్ధ రాజు, పలకా సత్యనారాయణ, అల్లు త్రినాథ్, సమ్మంగి కనకరావు, బెల్లన అనురాధ, ఈగల మహేష్, కరణం సురేష్, చింతల రాము, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

36,000 విలువ చేసే ఫొటోతెరఫీ యూనిట్ వితరణ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): లయన్స్ క్లబ్ విశాఖపట్నం నార్త్ ఈస్ట్ ఆధ్వర్యంలో లయన్స్ క్యాన్సర్ అండ్ జనరల్ హాస్పిటల్ మేనేజింగ్ ట్రస్ట్ డాక్టర్ వెలగపూడి ఉమా మహేశ్వర రావుకు 36,000 విలువ చేసే ఫొటో తెరఫీ యూనిట్ అందజేసారు. ఈ తెరఫి యూనిట్ చంటి పిల్లలకి, పచ్చ కామెర్లకు ఉపయుక్తముగా ఉంటుందన్నారు. లయన్స్ క్లబ్ నార్త్ ఈస్ట్ క్లబ్ పూర్వపు అధ్యక్షులు చెరుకు శ్రీరామమూర్తి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమములో గ్రంధి వీరభద్ర రావు, అధ్యక్షులు చేన్న కాశీ విశ్వనాథ్, చెన్న కృష్ణ మూర్తి పాల్గొన్నారు.

తెలంగాణ సెంటిమెంట్‌తో లబ్ధికి కేసీఆర్ పన్నాగాలు : రేవంత్

కొడంగల్: తెలంగాణ సెంటిమెంట్‌ను ఉపయోగించుకుని ఎన్నికల్లో లబ్ధికి సీఎం కేసీఆర్ పన్నాగాలు పన్నుతున్నారని టీపీసీసీ అధ్యక్షుడు రేవంతొడ్డి ఆరోపించారు.

కొడంగల్‌లో ఓటు హక్కు వినియోగించుకున్న అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు వద్ద ఏపీ, తెలంగాణ పోలీసుల మధ్య నెలకొన్న ఉద్రిక్తతపై మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా రేవంత్ స్పందించారు.

''రాష్ట్రంలో పోలింగ్ ప్రారంభమయ్యే ముందు ఇలాంటి అంశాలకు తెరలేపారు. తెలంగాణ ప్రజలు సమయస్ఫూర్తి ఉన్నవాళ్లు సమస్యను అర్థం చేసుకోగలిగేవాళ్లు. ఎవరు? ఎందుకు? ఏం ఆశించి ఇలా చేస్తున్నారనేది కళ్లకు కట్టినట్లు కనిపిస్తోంది. వ్యూహాత్మకంగానే అలా చేశారు. దీనిపై ప్రజలు అందోళన చెందాల్సిన పనిలేదు. రాష్ట్ర విభజన జరిగి తొమ్మిదిన్నర సంవత్సరాలు అయింది. నాగార్జున సాగర్ ఎక్కడికీ పోదు, గేట్లూ ఎక్కడికీ పోవు, నీళ్లు అక్కడే ఉంటాయి. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడే వరకు సీఆర్పీఎఫ్ బాధ్యత తీసుకుని ఆ అంశంపై చర్చించాలి. ఉద్రిక్త పరిస్థితులు కొనసాగకుండా చూడాలి.

కేసీఆర్ ప్రభుత్వం పరిష్కరించక పోవడంతో ఇలాంటి సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి. దీనికి శాశ్వత పరిష్కారం రావాలంటే ఆమోదయోగ్యమైన ప్రభుత్వం రావాలి. డిసెంబర్ 9న కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుంది. ఏపీ సహా ఏ రాష్ట్రంతో నీటి సమస్యలు ఉన్నా కూర్చొని చర్చించుకుని సామరస్య పూర్వకంగా పరిష్కరించుకుంటాం. రెండు దేశాలే ప్రాజెక్టుల్లో నీటిని పంచుకోవడంలో ఇబ్బంది లేనప్పుడు రాష్ట్రాల మధ్య పంపకాలకు ఎందుకు ఇబ్బంది? కృష్ణా, గోదావరి జలాలు, ఆస్తుల పంపకాలు, ఇతర వివాదాలను కాంగ్రెస్ ప్రభుత్వం సమన్వయంతో పరిష్కరిస్తుంది. ప్రజలు భారాన కుట్రల్లో పడొద్దు. ఆఖరి ప్రయత్నం చేస్తూ దింపుడు కళ్లెం ఆశగా ఇలాంటి వాటిని ఆ పార్టీ చేస్తోంది'' అని రేవంత్ ఆరోపించారు.

ఘనంగా గురజాడ అప్పారావు 108వ వర్ధంతి

పరవాడ, (విశాఖ సమాచారమ్): ప్రముఖ తెలుగు రచయిత గురజాడ అప్పారావు 108వ వర్ధంతి వేడుకలు గురువారం పరవాడ బాలిక ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రాజేశ్వరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తన రచనల ద్వారా సాంఘిక పరివర్తనకు ప్రయత్నించిన మహాకవి. తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన గొప్ప సాహితీకారులలో ఒకరు. హేతువాది. 19వ శతాబ్దంలోను, 20 వ శతాబ్ది మొదటి దశకంలోనూ అతను చేసిన రచనలు ఈనాటికీ ప్రజల మన్ననలను పొందుతున్నాయి. ఆయన ప్రజలందరికీ అర్థమయ్యే వాడుక భాషలో రచనలు చేసారు. వీరి కన్యాశుల్కము నాటకానికి సాహితీ లోకంలో ఒక ప్రత్యేకమైన స్థానం ఉంది. ఈ నాటకంలో అతను సృష్టించిన గిరీశం, మధురవాణి, రామప్ప పంతులు మొదలైన పాత్రలు ప్రఖ్యాతి పొందాయి. అభ్యుదయ కవితా పితామహుడు అని బిరుదు పొందిన అప్పారావు, తెలుగు సాహిత్యంలో వాడుక భాష ఒరవడికి కృషి చేసిన వారిలో ముఖ్యుడు. అతనుకు లికవి శేఖరలి అనే బిరుదు ఉంది. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా బద్య అధ్యక్షురాలు మాణిక్యం, ఉపాధ్యాయులు పుష్పలత, సత్యవతి, విద్యార్థులు పాల్గొన్నారు.

గౌరీ పరమేశ్వరుల ఉత్సవం సందర్భంగా ఘనంగా కోటి కుంకుమార్చన

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక గవరపాలెం అగ్గి మర్రి చెట్టు వద్ద నిలిపిన శ్రీ గౌరీ పరమేశ్వరుల మహోత్సవాల సందర్భంగా గురువారం కోటి కుంకుమార్చన ఆధ్యాత్మిక కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది. డిసెంబర్ 8వ తేదీ వరకు ఈ కోటి కుంకుమార్చన కార్యక్రమం జరుగుతుందని నిర్వాహకులు కొణతాల కారు బాబు తెలిపారు. శ్రీ జగన్నాథ స్వామి ఆలయం కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో రెండవ రోజు కాండ్రేగుల నూక రామలింగ స్వామి దంపతులతో పాటు 101 మంది దంపతులు పాల్గొన్నారు. జగన్నాథ స్వామి ఆలయ ప్రధాన అర్చకులు బంకుపల్లి సత్యనారాయణ నేతృత్వంలో వేద పండితులు ఈ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కోటి కుంకుమార్చన నిర్వహణ కమిటీ చైర్మన్ కొణతాల కారు బాబు పాల్గొన్నారు. డాక్టర్ కే.ఏ.వి. సుబ్రహ్మణ్యం, వసుంధర దంపతులు విరాళంతో 250 మంది భక్తులకు అన్న ప్రసాదం కార్యక్రమం జరిగింది. ఆధ్యాత్మిక కార్యక్రమాలు తిలకించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి గౌరీ పరమేశ్వరులను దర్శించుకున్నారు.

డిసెంబర్ 1 నుండి మెగా కంప్లిషన్ డ్రైవ్

విజయనగరం: నవరత్నాలు- పేదలందరికీ ఇళ్ళు పథకం క్రింద గృహనిర్మాణాలు పూర్తి చేయడానికి డిసెంబర్ 1 నుండి మెగా కంప్లిషన్ డ్రైవ్ నిర్వహించాలని హౌసింగ్ ప్రత్యేక కార్యదర్శి దివాన్ మైదీన్ తెలిపారు. రాష్ట్రంలో ఈ అక్టోబర్‌లో 5.8 లక్షల గృహాలను పూర్తి చేసుకొని గృహప్రవేశాలు జరిపామని, వచ్చే జనవరి లోపల మరో 5 లక్షల గృహాలను పూర్తి చేయాలని ముఖ్యమంత్రి లక్ష్యంగా నిర్దేశించారని తెలిపారు. గురువారం కలెక్టరేట్ ఆడిటోరియంలో మెగా కంప్లిషన్ డ్రైవ్‌పై మండల ప్రత్యేకాధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, మండలాభివృద్ధి అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ నాగలక్ష్మితో కలసి మండల వారీగా లక్ష్యాలపై సమీక్షించారు. మెగా డ్రైవ్ కోసం మండల వారీగా కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. విజయనగరం జిల్లాలో ఇప్పటికే 36 వేల గృహాలను పూర్తి చేయడం జరిగిందని, ఈ మెగా మేళాలో డిసెంబర్, జనవరి రెండు నెలల్లో 16 వేల గృహాలను పూర్తి చేయాలని తెలిపారు. అందుకోసం అవసరమగు మార్గదర్శకాలను సర్క్యులర్ రూపంలో అందరికీ ఇవ్వడం జరిగిందని, సమావేశాలు నిర్వహించడం, లబ్ధిదారులను చైతన్యపరచి టైంలైన్‌లో పూర్తి చేయడం వేగంగా జరగాలన్నారు. లే అవుట్లలో పూర్తి మౌలిక సదుపాయాలను, సాక్ పిట్లను పూర్తి చేయాలని తెలిపారు. రెండు రోజుల్లో మొబైల్ యాప్ ఇవ్వడం జరుగుతుందని, గృహాల ప్రస్తుత స్థితిని యాప్‌లో నిక్షిప్తం చేయాలని తెలిపారు. బిల్డింగ్ మెటీరియల్ సరఫరా చేసేవారితోను, కాంట్రాక్టర్‌లతోను, మండల స్థాయి అధికారులతోను వెంటనే సమావేశాలు ఏర్పాటు చేసుకొని కార్యాచరణ తయారు చేసుకోవాలన్నారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు కూడా లక్ష్యాలను ఇవ్వడం జరిగిందని, ప్రతి ఇంజనీర్ తన లాగిన్‌లో వెంటనే పరిశీలించి అందుకు తగ్గట్టుగా ప్లాన్ చేసుకోవాలన్నారు. ఇళ్ళ నిర్మాణాలకు ముందుకురాని వారికి నోటీసులు జారీ చేయాలనీ, ఇళ్ళ పట్టా రద్దు చేయడమే కాకుండా ఇప్పటివరకు ఇచ్చిన రుణాన్ని కూడా తిరిగి చెల్లించవలసి ఉంటుందని లబ్ధిదారునికి చెప్పాలని అన్నారు. ప్రతి రోజు పర్యవేక్షిస్తూ ఏ రోజుకారోజు ప్రోగ్రెస్‌ను అప్డేడ్ చేయాలనీ సూచించారు. గృహ నిర్మాణాలకు టాప్ ప్రయారిటీ ఇవ్వాలని తెలిపారు.

జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేసి వచ్చే ఫిబ్రవరి లో సామూహిక గృహ ప్రవేశాలకు సిద్ధం కావాలని తెలిపారు. వచ్చే 2 రోజుల్లో మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించాలని, డిసెంబర్ 10 లోపల సచివాలయ స్థాయిలో సమావేశం పూర్తి చేయాలనీ తెలిపారు. మండల, మున్సిపల్ స్థాయిలో ఉన్న ప్రజా ప్రతినిధులు అందరితోను మాట్లాడి లబ్ధిదారులను చైతన్య పరచాలని తెలిపారు. లక్ష్యాలకు తగ్గట్టుగా మెటీరియల్ అంతా సిద్ధం చేసుకోవాలని, స్థానికంగా ఇసుక, ఇసుక, గ్రావెల్‌ను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఉపాధి హామీతో లింక్ అయిన వారిని గృహ నిర్మాణ పనులకు వినియోగించాలని తెలిపారు. అడ్వాన్సులు తీసుకున్న లబ్ధిదారులు తదుపరి స్టేజికి వెళ్ళేలా చూడాలని, ఎస్.హెచ్.జ నుండి ఋణం పొందిన వారిని కూడా మోటివేట్ చేయాలనీ అన్నారు. వారం లోపల అన్ని లే అవుట్లను సందర్శించాలని, వారం వారం సమీక్షలు నిర్వహించాలని, ప్రతి రోజు ప్రోగ్రెస్ అప్డేట్ చేయాలనీ తెలిపారు. మండల ప్రత్యేకాధికారులు, ఎం.పి.డి.ఓ లు దీనిపై అత్యంత శ్రద్ధ చూపాలని తెలిపారు.

ఈ సమావేశం లో హౌసింగ్ పి.డి. శ్రీనివాసరావు, హౌసింగ్ ఈ ఈ లు, డి.ఈ లు, పి.ఆర్., ఆర్.డబ్లు.ఎస్ ఇంజనీరింగ్ అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఎం.పి.డి.ఓ లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, మున్సిపల్ కమీషనర్‌లు పాల్గొన్నారు.

పాపయ్యపంత పాలెంలో ఓల్టేజి సమస్యను పరిష్కరించండి

అనకాపల్లి (విశాఖ సమాచారమ్): అనకాపల్లి మండలం పాపయ్య పంత పాలెంలో గ్రామంలో గత కొంతకాలంగా లో ఓల్టేజ్ సమస్య ఉండడంతో గ్రామంలో రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వారి సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని వైసీపీ పార్లమెంట్ పరిశీలకులు దాడి రత్నాకర్ కోరారు. ఈ మేరకు ఏపీఈపీడీసీఎల్ ఈఈ ఎస్.రామకృష్ణను కశింకోట కార్యాలయంలో కలిసి రత్నాకర్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రత్నాకర్ మాట్లాడుతూ 'గ్రామంలో రైతులకు సంబంధించి సుమారు 70 నుంచి 80 వరకు వ్యవసాయ విద్యుత్ కనెక్షనలు ఉన్నాయి. అయితే కొంతకాలంగా లోఓల్టేజి కారణంగా రైతులు పొలాల్లో ఏర్పాటు చేసుకున్న మోటార్లు కాలిపోతున్నాయి. మోటారు కనెక్షనకు సరిపడా విద్యుత్ సరఫరా చేసే సామర్థ్యం గల ట్రాన్స్‌ఫార్మర్ లేకపోవడంతో ఈ సమస్య తలెత్తుతోంది. దీంతో రైతులు తమ పంట పొలాలకు నీరు అందకపోవడంతో చేసిన పంటలన్నీ పాయి తీవ్రనష్టానికి గురయ్యారు. కావున దీనిని దృష్టిలో ఉంచుకొని తక్షణమే ఇక్కడ వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు సంబంధించి అదనపు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాల'ని కోరారు. అలాగే 'గ్రామంలో గల ఇళ్లకు సంబంధించి కూడా లోఓల్టేజి సమస్య అధికంగా ఉండడంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇళ్లవద్ద వాడే వివిధ రకాల విద్యుత్ పరికరాలు లో ఓల్టేజి కారణంగా కాలిపోతున్నాయి.

లోఓల్టేజి కారణంగా ఇళ్లలో వినియోగించే ఏ విద్యుత్ పరికరం కూడా సక్రమంగా పని చేయకపోవడంతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారని, దీనికి ప్రధాన కారణం గ్రామంలో గల విద్యుత్ కనెక్షన్లకు సరిపడా విద్యుత్ సరఫరాకు తగిన ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయకపోవడమేనని, ఎప్పుడో ఐదారేళ్ల క్రితం ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్ ఒక్కటే ఉండడంతో ఈ సమస్య తలెత్తుతోందని, అప్పటికీ ఇప్పటికీ గ్రామంలో ఇళ్లు పెరగడంతో పాటు విద్యుత్ కనెక్షన్లు ఎక్కువై విద్యుత్ వాడకం కూడా బాగా పెరిగింది. అయితే కనెక్షన్లకు సరిపడా విద్యుత్ సరఫరా కాకపోవడంతో లోఓల్టేజి సమస్య తమను వేధిస్తోందని వీటిని దృష్టిలో ఉంచుకొని అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాల'ని కోరారు. అలాగే 'గ్రామంలో విద్యుత్ లైన్‌మెన్ మరియు హెల్పరు లేకపోవడంతో గ్రామంలో వర్షాలు, ఏరుగులు ఇతర విపత్తులు సంభవించి నప్పుడు, విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగిన సమయంలో దానిని సరిచేసేందుకు గంటలు, రోజుల సమయం పడుతోందని అందువలన గ్రామంలో శాశ్వత ప్రాతిపదికన లైన్‌మెన్ మరియు హెల్పరును నియమించాల'ని రత్నాకర్ కోరారు. ఈ సమస్యలన్నీ పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని ఈఈ రామకృష్ణ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు మొల్లేటి సత్తిబాబు, సియాద్రి వెంకట అప్పారావు, కోరుకొండ శ్రీనివాసరావు, కుర్రి ఈశ్వరరావు, తలారి శ్రీనివాసరావు, నారంశెట్టి నర్సింగరావు, అయినిల్లు ఆనంద్, బైలపూడి నాగరాజు, కురు రాజేష్, నారంశెట్టి అప్పారావు తోపాటు బొడ్డపాటి చినరాజారావు, ఇంటి త్రినాథ్, దాడి రాము, కొయిలాడ నాగు, ఒమ్మి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

శ్రీగౌరీ పంచాయతన దేవాలయంలో లక్షబిల్వార్చన

అనకాపల్లి (విశాఖ సమాచారం) :స్థానిక గవరపాలెం శ్రీ గౌరీ పంచాయతన దేవాలయంలో కార్తీకమాసం సందర్భంగా గురువారం పరమశివుని జన్మ నక్షత్రమైన ఆరుద్రానక్షత్రాన్ని పురస్కరించుకొని శివాలయంలో లక్ష బిల్వార్చన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో లక్ష బిల్వార్చన కార్యక్రమాన్ని ఎంతో భక్తి శ్రద్ధలతో చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు బొడ్డేడ సన్యాసి నాయుడు, కార్యదర్శి బుద్ధ రమణాజి, కోశాధికారి కర్రి శివ సూర్యనారాయణ, పెంటకోట బాలకృష్ణ, ఏ ఎల్ ఆర్ నర్సింగరావు, ఉమామహేశ్వర రావు, ఆలయ ప్రధాన అర్చకులు అంపోలు గోపాలకృష్ణ శర్మ - వారి బృందం, శ్రీ గౌరీ గీతా మహిళా మండలి, ఎల్లమ్మ రమణ, విజయలక్ష్మి దంపతులు పాల్గొన్నారు.

అంధులు ప్రమాదాన్ని గుర్తించే పరికరం రూపొందించిన డైట్ విద్యార్థులు

అనకాపల్లి (విశాఖ సమాచారమ్): స్థానిక డైట్ కళాశాల విద్యా ర్థులు కళ్లు లేనివారికి ప్రమాదాన్ని గుర్తించే పరికరం తయారు చేశారు. డైట్ (అటానమస్) కళాశాలలో 2వ సంవత్సరం చదువుతున్న ఈ.సి.ఈ విద్యార్థులు ఎస్.మహేష్, ఎం.మేఘన, జి. ఝాన్సిలు తయారు చేసిన ఈ పరికరం వల్ల అంధులకు ఎంతో మేలు జరుగుతుందని ప్రాజెక్ట్ ఇంజనీర్ బి.శేషగిరి రావు తెలిపారు. అంధులు ఒంటరిగా వెళ్లేటప్పుడు, ఏదైనా అడ్డువచ్చినప్పుడు ఈ పరికరం సౌండ్‌తో ఎలర్ట్ చేస్తుందని, ఈ ప్రాజెక్ట్ చెయ్యడానికి 300 రూపాయలు ఖర్చు చేసినట్లు తెలిపారు. ఈ పరికరం తయారు చేయడానికి ఉపయోగించిన పరికరాలు : 1. సెన్సార్, 2. స్టిక్, 3. బజర్, 4. ఎల్. ఈ. డి బల్బ్, 5. 9ఓల్ట్ పవర్ సప్లయ్, 6. ఆన్ ఆఫ్ స్విచ్ అని విద్యార్థులు తెలిపారు. ఈ ప్రాజెక్ట్ గైడ్‌గా ప్రొఫెసర్ రమణ బాబు వ్యవహరించారు. కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.వైకుంఠ రావు, డీన్ అకాడమిక్ కె. పార్వతి, విభాగాధిపతి డాక్టర్ పి. పూర్ణ ప్రియ విద్యార్థులను అభినందించారు. ఎప్పుడూ సమాజానికి ఉపయోగపడే ప్రాజెక్ట్ చేసే ప్రాజెక్ట్ ఇంజనీర్ బి. శేషగిరిరావును ప్రశంసించారు.

స్వంత నిధులతో శ్రీరామాలయము, కళ్యాణ మండపముల అధునీకరణ పనులు ప్రారంభించిన ఎం.వి.వి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): పార్లమెంటు సభ్యులు ఎంవివి సత్యనారాయణ, తన స్వంత నిధులతో పెదజాలారి పేటలో కోటి రూపాయల వ్యయముతో శ్రీరామాలయము, కళ్యాణ మండపముల అధునికరణ పనులు ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎం వి వి సత్యనారాయణని గురువారం స్థానిక కాలనీవాసులు, గ్రామ పెద్దలు ఘనంగా దుశ్శాలువాతో సత్కరించి అభినందించారు. కళ్యాణ మండపంలో నూతన ఏసీలు, ఫ్లోరింగ్, కళ్యాణ మండపంనకు ఇరువైపులా రంగులు వేయుటకు గాను, నూతన విద్యుత్ కాంతులు ఏర్పాటుకు గాను, శ్రీ రామాలయం అధునికరణకు ఫ్లోరింగ్ విద్యుత్ కాంతులు ఏర్పాటు చేయడానికి మరియు ఇరువైపులా గోడలకు నూతన రంగులు వేయుటకు గాను, ఎం వి వి సత్యనారాయణ సుమారుగా కోటి రూపాయలు వెచ్చించినందుకు స్థానికులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. నిర్మాణ పనులు త్వరిత గతన పూర్తి చేస్తామని ఎంవివి సత్యనారాయణ స్థానిక కాలనీ వాసులకు తెలిపారు. కార్యక్రమంలో వార్డు వైసిపి ఇన్చార్జి సూరాడ వెంకటలక్ష్మి దాస్, వార్డు వైసిపి అధ్యక్షుడు వాడమోదుల గణేష్, వార్డు మహిళా అధ్యక్షురాలు బెహరా వసంత, గ్రామ పెద్దలు, మహిళలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

సంపూర్ణ కార్తీక మహాపురాణం

(నిత్య పారాయణం)

పండొమ్మిదవ రోజు పారాయణము
సప్తమాధ్యాయము

నారదుడు చెబుతున్నాడు: పృథు భూపాలా! కార్తీక వ్రతస్థుడైన పురుషుడు పాటించవలసిన నియమాలను చెబుతాను విను.

కార్తీక వ్రతస్థులకు నియమములు

ఈ వ్రతస్థుడు - మాంసము, తేనె, రేగుపండ్లు, నల్లావాలు, ఉన్మాదకాలను భుజించకూడదు. పరాన్న భుక్తి, పరద్రోహం, దేశాటనలు త్యజించాలి. తీర్థయాత్రలు మాత్రం చేయవచ్చును. దేవ, బ్రాహ్మ, గురు రాజులును, స్త్రీలను, గోవ్రతస్థులను దూషించకూడదు. అవిసె నూనెను, నువ్వుల నూనెను, విక్రయాన్నమును, నింద్యవ్యంజనే యుక్త భోజనమునూ, దూషితాహారమునూ విసర్జించాలి. ప్రాణి సంబంధిత మాంస చూర్ణాలనూ, ఆమ్ల సంబంధితాలైన నిమ్మకాయలు కొఱ్ఱల వంటి హీనధాన్యాలనూ, చద్ది అన్నాన్ని స్వీకరించకూడదు. మేక, గేదె, ఆవు- వీటి పాలు తప్ప మరే ఇతర ప్రాణుల ఆమిష సంబంధ క్షీరాలనూ స్వీకరించకూడదు.

బ్రాహ్మణులచే అమ్మబడే రసాలను భూజాతలవణాలను విసర్జించాలి. రాగిపాత్రలలో ఉంచిన పంచగవ్యం, చిన్న చిన్న గుంటలలో ఉండే కుళ్లు దైవానికి నివేదించబడని అన్నం - ఈ మూడూ మాంసతుల్యాలుగా చెప్పబడు తున్నాయి. గనుక వాటిని విసర్జించాలి. బ్రహ్మచర్యాన్నీ, భూశయనాన్నీ పాటించాలి. ఆకులలోనే భోజనము చేయాలి. నాలుగవ ఝామున భుజించడమే శ్రేష్ఠం. ఈ కార్తీక వ్రతస్థుడు, ఒక్క నరక చతుర్దశినాడు తప్ప తక్కిన దీక్షా దినాలలో తైలాభ్యంగనం చేయకూడదు. విష్ణువ్రతం చేసేవారు - వంకాయ, గుమ్మడికాయ, వాకుడుకాయ, పుచ్చకాయలను విసర్జించాలి. బహిష్ఠలతోనూ, మ్లేచ్ఛులతోనూ, వ్రతభ్రష్టులతోనూ వేదత్యక్తుల తోనూ సంభాషించకూడదు. అటు వంటి వారి ఎంగిలికాని, కాకులు తాకిన ఆహారాన్నిగాని, ఆశౌచ సంబంధితాహారంగాని, ఒకసారి వండి మరల ఉడికించినది గాని, మాడు పట్టిన అన్నాన్ని గాని తినకూడదు. తన శక్తి కొలదీ విష్ణు ప్రీతికై కృచ్ఛ్రాదులను చేయాలి. గుమ్మడి, వాకుడు సురగుడు, ముల్లంగి, మారేడు, ఉసిరిక, పుచ్చ, కొబ్బరికాయ, ఆనప, చేదు పొట్ట, రేగు, వంకాయ, ఉల్లి వీటిని పాడ్యమి ఆదిగా పరిత్యజించాలి. కార్తీక మాసంలో కూడా ఉసిరికాయను తినకూడదు. ఇవేగాక, ఇంకా కొన్నింటిని కూడా విసర్జించాలి. వర్జించాలి. మరి కొన్నిటిని బ్రహ్మార్పణం చేసి భుజించాలి.

ఈ కార్తీక మాసంలో చేసినట్లే, మాఘమాసంలో కూడా చేయాలి. కార్తీక వ్రతాన్ని యథావిధిగా ఆచరించే భక్తులను చూసి యమదూతలు సింహాన్ని చూసిన ఏనుగు పలె పారిపోతారు. పంద యజ్ఞాలు చేసిన వాడు కూడా స్వర్గాన్నే పొందుతున్నాడు. కాని కార్తీక వ్రతస్థుడు మాత్రం వైకుంఠాన్ని పొందుతున్నాడు. కాబట్టి యజ్ఞ యాగాదుల కన్న కార్తీక వ్రతం గొప్పదని తెలుసుకోవాలి. ఓ రాజా భూలోకంలో వున్న పుణ్యక్షేత్రాలన్నీ కూడా, కార్తీక వ్రతస్థుని శరీరమందే వుంటాయి. విష్ణ్వాజ్ఞావశవర్తులైన ఇంద్రాదులందరూ, రాజును సేవకులు కొలిచినట్లుగా, ఈ వ్రతస్థుడినీ సేవిస్తారు. విష్ణు వ్రతాచరణపరులు ఎక్కడ పూజింపబడు తూంటారో, అక్కడి నుంచి గ్రహ, భూత పిశాచ గణాలు పలాయన మంత్రాన్ని పఠిస్తాయి. యథావిధిగా కార్తీక వ్రతం చేసే వారి పుణ్యాన్ని చెప్పడం చతుర్ముఖుడైన బ్రహ్మకు కూడా సాధ్యము కాదు. ఈ కార్తీక వ్రతాన్ని విడువకుండా ఆచరించేవాడు తీర్థయాత్రలు చేయవలసిన అవసరమే లేదు.

సప్తమోధ్యాయస్సమాప్త : (ఏడవ అధ్యాయము సమాప్తము)

అష్టమాధ్యాయము

ప్రజారంజనశీలా! పృథునృపాలా! ఇక, ఈ కార్తీక వ్రతోద్యాపనా విధిని సంగ్రహంగా చెబుతున్నాను విను.

ఉద్యాపనావిధి

విష్ణు ప్రీతి కోసమూ వ్రతసాఫల్యత కోసమూ కార్తీకశుద్ధ చతుర్దశినాడు వ్రతస్థుడు ఉద్యాపనం చేయాలి. తులసిని స్థాపించి దాని చుట్టూ తోరణాలు గలది, నాలుగు ద్వారాలు కలదీ, పుష్ప పింజారులచే అలంకరింప బడినదీయైన శుభప్రదమైన మండపాన్ని ఏర్పరచాలి. నాలుగు ద్వారాల వద్ద సుశీల, పుణ్యశీల - జయ, విజయులనే నలుగురు ద్వారపాలకులను మట్టితో ఏర్పరచి వారిని ప్రత్యేకంగా పూజించాలి. తులసి మొదట్లో నాలుగు రంగులు గల ముగ్గులతో 'సర్వతోభద్రం' అనే అలంకారాన్ని చేయాలి. దానిపై పంచరత్న సమన్వితము -నారికేళ సంయుక్తమూ అయిన కలశమును ప్రతిష్ఠించి శంఖ చక్ర గదా పద్మధారీ పీతాంబరుడూ, లక్ష్మీసమేతుడూ అయిన నారాయణుని పూజించాలి. ఇంద్రాది దేవతలను ఆయా మండలాలలో అర్చించాలి. శ్రీ మహావిష్ణువు ద్వాదశి రోజున నిద్రలేచి, త్రయోదశినాడు దేవతలకు దర్శనమిచ్చి, చతుర్దశినాడు పూజనీయుడై వుంటాడు కనుక, మానవుడు ఆ రోజున నిర్మలచిత్తుడై ఉపవాసముండి, విష్ణుపూజను విధివిధానంగా ఆచరించాలి.

గురువు ఆజ్ఞ ప్రకారం శ్రీహరిని సువర్ణరూపమందు ఆవాహన చేసి, షోడశోపచారాలతోనూ పూజించి, పంచభక్ష్య భోజ్యాలనూ నివేదించాలి. గీతవాద్యాది మంగళధ్వనులతో ఆ రాత్రి నుండి సేవించుచు మరునాడు ప్రాతఃకాలకృత్యాలు నెరవేర్చుకొని, నిత్యక్రియలను ఆచరించాలి. పిదప నిష్కల్మషాంతరంగుడై హోమం చేసి, బ్రాహ్మణ సమారాధన చేసి, యథాశక్తి దక్షిణలు ఇవ్వాలి. ఈ విధంగా వైకుంఠ చతుర్దశినాడు ఉపవసించిన వాడూ, విష్ణుపూజ చేసిన వాడూ తప్పక వైకుంఠాన్నే పొందుతున్నాడు.

'ఓ బ్రాహ్మణులారా! మీరు సంతోషించుట చేత నేను విష్ణునుగ్రహమును పొందెదను గాక! ఈ వ్రతాచరణ వలన గత ఏడు జన్మలలోని నా పాపములు నశించును గాక! నా కోరికలు తీరునుగాక. గోత్రవృద్ధి స్థిరమగును గాక'' అని బ్రాహ్మణులను క్షమాపణ కోరాలి.

వారి చేత 'తథాస్తు' అని దీవింపబడి దేవతోద్వాసనలు చెప్పి, బంగారపు కొమ్ములతో అలంకరింపబడిన గోవును గురువు దానమివ్వాలి. అటు తర్వాత - సజ్జనులతో కూడిన వాడై భోజనాదులు పూర్తి చేసుకోవాలి.

పండొమ్మిదవ (బహళ చవితి) రోజు
పారాయణము సమాప్తము

చలికాలంలో వేధించే ఒళ్ళునొప్పులు : ఈ ఇంటి చిట్కాలతో చిటికెలో మాయం



చలికాలం వచ్చిందంటే చాలు చాలామంది భరించలేని ఒళ్ళు నొప్పులు, కాళ్ల నొప్పులు, కీళ్ల నొప్పులు, భుజాల నొప్పులు, మెడనొప్పి వంటి సమస్యలతో ఇబ్బందిపడుతూ ఉంటారు. చలికాలంలో శరీరంలో నొప్పి మరియు దృఢత్వం తరచుగా సంభవిస్తుంది. చలికాలంలో ఈ విధమైన నొప్పులు ఒక సాధారణ సమస్యగా పరిగణించాలి. ఇలా చలికాలంలో ఉన్న నొప్పులు చాలా మందిని ఇబ్బంది పెడుతూ ఉంటాయి.

అయితే నొప్పులు భరించలేక చాలామంది పెయిన్ కిల్లర్స్ వేసుకుంటూ ఉంటారు. ఇది ఏమాత్రం మంచిది కాదు. నొప్పుల కోసం ఎక్కువ మోతాదులో మందులు తీసుకోవడం మంచిది కాదని సూచించబడింది. ఇక చలికాలంలో నొప్పుల నుంచి బయటపడటం కోసం కొన్ని హోమ్ రెమెడీస్‌ను ప్రస్తుతం మనం తెలుసుకుందాం. వాటి ద్వారా మనం చలికాలంలో బాధించే నొప్పుల నుండి బయటపడవచ్చు. చలికాలం శరీరం విపరీతంగా నొప్పులతో బాధిస్తుంది, నొప్పుల నుంచి ఉపశమనం పొందడానికి ఒక బకెట్ నీటిని వేడి చేసి అందులో రెండు కప్పుల ఆపిల్ సైడర్ వెనిగర్ ను జోడించి ఉపయోగిస్తే ఫలితం ఉంటుంది. ఈ నీటిని స్నానం చేయడానికి ఉపయోగిస్తే ఒళ్ళు నొప్పుల నుండి ఉపశమనం లభిస్తుంది.

యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు అల్లంలో మెండుగా ఉంటాయి. మన శరీరం నొప్పి నుంచి బయట పడడానికి ఇది చాలా ఎఫెక్టివ్ హోమ్ రెమిడీగా పరిగణించ బడుతుంది. కొద్దిగా అల్లాన్ని గ్రైండ్ చేసి ఓ గుడ్డలో కట్టి ఆపై దానిని కొన్ని నిమిషాల పాటు వేడి నీటిలో ఉంచి బాగా మరిగించాలి.

అల్లం రసం నీళ్ళలోకి దిగి మెరిగిన తర్వాత దానిని చల్లారబెట్టి, బాగా నొప్పి ఉన్న భాగంలో పూయాలి. 15 నిమిషాల పాటు ఆ అల్లం రసాన్ని నొప్పి ఉన్న భాగంలో మర్దన చేస్తూ ఉంటే అప్పుడు నొప్పి నుండి ఉపశమనం లభిస్తుంది. ఇక శారీరక నొప్పుల నుండి ఉపశమనం పొందడానికి పసుపు పాలు తీసుకోవడం చాలా ఉపయోగకరంగా ఉంటుంది.

అంతేకాదు ప్రభావిత భాగానికి పసుపు పేస్టును పూయడం వల్ల కూడా నొప్పి నుండి ఉపశమనం లభిస్తుంది. పసుపులో ఉండే యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు నొప్పుల నుండి ఉపశమనం కలిగిస్తాయి. దాల్చిన చెక్కలో యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలతో పాటు యాంటీ ఆక్సిడెంట్లు మెండుగా ఉంటాయి. ఇది కీళ్ల నొప్పులు, కాళ్ల నొప్పులు, ఒళ్ళు నొప్పులు, కండరాల దృఢత్వం అంటే సమస్యల నుండి ఉపశమనం పొందడానికి ఉపయోగపడుతుంది.

ఒక గ్లాసు గోరువెచ్చని పాలలో దాల్చిన చెక్క పొడిని వేసి మరిగించి తాగితే ఫలితం ఉంటుంది. అంతేకాదు శరీరంలో ఎక్కడైనా నొప్పి వేధిస్తుంటే కొద్దిగా ఆవాల నూనెను తీసుకుని వేడి చేసి, నొప్పి ఎక్కువగా ఉన్న భాగంలో మర్దన చేస్తే కూడా ఫలితం బాగా ఉంటుంది.

ఈ చలికాలంలో ఖచ్చితంగా తినకూడాని ఆహారాలు

శీతాకాలం ప్రారంభమైన తర్వాత రోజంతా చల్లని వాతావరణం ఉంటుంది. దీంతో రెండు విషయాలు జరిగే అవకాశం ఉంది. ఒకటి, సూక్ష్మజీవులు జీవించడానికి మరియు పునరుత్పత్తి చేయడానికి ఇది సరైన వాతావరణం. ఇక రెండు, తక్కువ ఉష్ణోగ్రత మన శరీర రోగనిరోధక శక్తిని తగ్గిస్తుంది. సంవత్సరంలో ఇతర సమయాలతో పోలిస్తే చలికాలంలో మనం అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఎక్కువ.

చలికాలం చాలా ఇన్ఫెక్షన్లు మరియు అనారోగ్యాలను తెస్తుంది కాబట్టి చలికాలంలో మరింత జాగ్రత్తగా ఉండాలి. ముఖ్యంగా మనం తీసుకునే ఆహారంపై ఎక్కువ శ్రద్ధ పెట్టాలి. వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడానికి మరియు వాటి లక్షణాలను తగ్గించడానికి కొన్ని చేయవలసినవి మరియు చేయకూడనివి ఉన్నాయి. చలికాలంలో తీసుకోకూడని ఆహారాలు కూడా కొన్ని ఉంటాయి.

శీతల పానీయాలు : చలికాలంలో కూడా శీతల పానీయాలు, సోడాలు తాగే అలవాటు ఉన్నట్లయితే, మీ ఆహారపు అలవాట్లను మార్చుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. మీ శరీరం రెండింతలు కష్టపడాలి, ముందుగా ఆహారాన్ని శరీర ఉష్ణోగ్రతకు తీసుకువెళ్లి, తర్వాత జీర్ణించుకోవాలి. చలికాలంలో ఫ్రిజ్‌లోని శీతల పానీయాలు తాగిన తర్వాత జలుబు లేదా గొంతు నొప్పి వచ్చే ప్రమాదం ఎప్పుడూ ఉంటుంది.

పెరుగు: చలికాలంలో పెరుగు వంటి చల్లని పాల ఉత్పత్తులకు దూరంగా ఉండాలని సాధారణంగా చెబుతారు. చల్లటి పెరుగు తినడం వల్ల జలుబు మరియు దగ్గు వస్తుంది, ఇవి చలికాలంలో చాలా సాధారణమైన అనారోగ్యాలు. మీకు కావాలంటే గది ఉష్ణోగ్రత వద్ద పెరుగు తినవచ్చు, కానీ అది కూడా భోజనం పరకు మాత్రమే. రాత్రిపూట పెరుగు తినడం మానుకుని మజ్జిగ తింటే శరీరానికి ఏ కాలంలోనైనా మంచిది.

ప్రాసెస్ చేసిన ఆహారాలు : ప్రాసెస్ చేయబడిన ఆహారాలు సాధారణంగా పెద్ద సంఖ్యలో కృత్రిమ సంకలితాలను కలిగి ఉంటాయి. ఇవి నిర్దిష్ట అలెర్జీలను ప్రేరేపిస్తాయి, ముఖ్యంగా శీతాకాలంలో. ప్రాసెస్ చేసిన ఆహారం జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది, ఇది జీర్ణ ప్రక్రియను నెమ్మదిస్తుంది మరియు మిమ్మల్ని మరింత నిదానంగా చేస్తుంది.

సలాడ్: సలాడ్లను సాధారణంగా పచ్చిగా తీసుకుంటారు, ఇది అజీర్ణ సమస్యలకు దారితీస్తుంది. చాలా మంది పోషకాహార నిపుణులు మధ్యాహ్న భోజనంలో సలాడ్‌కు దూరంగా ఉండాలని మరియు మీ జీర్ణశయాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవడానికి ఎలాంటి పచ్చి ఆహారాన్ని తీసుకోవద్దని సిఫార్సు చేస్తున్నారు. మీరు మీ సలాడ్‌కు సీజనల్ ముల్లంగి మరియు క్యారెట్‌లను జోడించవచ్చు.

స్వీట్లు : శీతాకాలంలో మీ చక్కెర స్థాయిని తనిఖీ చేయండి. ఎక్కువ చక్కెర రోగనిరోధక వ్యవస్థను అణచివేస్తుంది, తద్వారా మీరు అనేక కాలానుగుణ వ్యాధులు బారిన పడవచ్చు. చక్కెర తీసుకోవడం పరిమితం చేయండి మరియు స్వీట్లను జాగ్రత్తగా తినేవారిగా ఉండండి.

వేయించిన ఆహారాలు : వేయించిన ఆహారంలో కొవ్వులు ఎక్కువగా ఉంటాయి. ఇది అనారోగ్యానికి గురికాకుండా నిరోధించడానికి ప్రయత్నిస్తుంది. అధిక కొవ్వు పదార్థం వాపుకు దారితీస్తుంది మరియు ఇది శ్లేష్మం ఉత్పత్తిని కూడా పెంచుతుంది. వేయించిన ఆహారాలు వాపు మరియు అదనపు శ్లేష్మం రెండింటినీ కలిగిస్తాయి.

హిస్టామిన్ అధికంగా ఉండే ఆహారాలు : హిస్టామిన్ అనేది రోగనిరోధక వ్యవస్థచే తయారు చేయబడిన సమ్మేళనం, ఇది అలెర్జీల వంటి పరిస్థితులతో పోరాడటానికి సహాయపడుతుంది. గుడ్లు, పుట్టగొడుగులు, టొమాటోలు, డ్రైఫ్రూట్స్ మరియు పెరుగు వంటి హిస్టామిన్ అధికంగా ఉండే ఆహారాలు శ్లేష్మ ఉత్పత్తిని పెంచుతాయి మరియు మీరు ముక్కు లేదా ఛాతీ సమస్యలతో బాధపడుతుంటే వాటిని నివారించడం మంచిది.

కెఫిన్ పానీయాలు : కాఫీ, ఎనర్జీ డ్రింక్స్, స్పోర్ట్స్ డ్రింక్స్ మరియు ఇతర పానీయాలలో కెఫీన్, డైయూరిటిక్ (మూత్ర విసర్జనను పెంచే సమ్మేళనం) ఉంటుంది. ఇది నిర్జలీకరణానికి కారణమవుతుంది. ఇది గొంతులో కఫం మరియు పొడిని పెంచుతుంది, రద్దీ మరియు శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులను కలిగిస్తుంది.

కషాయంతో దగ్గు, జలుబు మాయం

శీతాకాలం వచ్చేసింది. రోజురోజుకు వేడి తగ్గుతోంది. చలి పెరుగుతోంది. సూర్య రశ్మి కూడా సరిపోవడంలేదు. చలి వణికిస్తోంది. అంతేకాదు, చలికాలంలోనే అనారోగ్య సమస్యలు ఎక్కువగా వస్తుంటాయి. వాటినుంచి రక్షణ పొందేందుకు చాలామంది కాఫీ, టీలను తాగుతుంటారు. అయితే వీటికి బదులుగా కషాయాన్ని తయారుచేసి తీసుకోవడంవల్ల మంచి ఫలితం ఉంటుంది. అలాగే చలి నుంచి ఉపశమనం లభిస్తుంది. కషాయాన్ని తాగడంవల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను తెలుసుకుందాం.

అల్లం, మిరియాలు, దాల్చినచెక్క, పుదీనా ఆకులు, తులసి ఆకులు, బెల్లం, పసుపు వాడాలి. ముందుగా ఒక జార్ లో అల్లం ముక్కలు, మిరియాలు, వాము, దాల్చిన చెక్క, పుదీనా ఆకులు, కొద్దిగా నీరు పోసి మొత్తగా పేస్ట్ లా చేసుకోవాలి. తర్వాత ఈ మిశ్రమాన్ని గిన్నెలో వేసి అందులో నీరు పోయాలి. తర్వాత గిన్నెను స్టవ్ మీద నీరు మరిగేవరకు ఉంచాలి. నీరు మరిగిన తర్వాత మరో రెండు నిముషాలపాటు ఉంచి స్టవ్ ఆఫ్ చేసుకోవాలి. ఈ నీటిలో బెల్లం, పసుపు కలపాలి. బెల్లం కరిగిన తర్వాత వడకట్టి కప్పులో పోసి సర్వ్ చేసుకోవాలి. ఇలా చేయడంవల్ల కషాయం తయారవుతుంది. ఈ కషాయాన్ని గోరు వెచ్చగా తాగడం చాలా మంచిది.

కషాయం రోగనిరోధక శక్తిని పెంచుతుంది. జలుబు, దగ్గు, గొంతు నొప్పి వంటి సమస్యలు తగ్గుముఖం పడతాయి. ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుంది. ఎవరైనా దీన్ని సులభంగా తయారుచేసుకోవచ్చు. ఆరోగ్యానికి ఎంతో మేలు కలిగించే ఈ కషాయాన్ని వాడటంవల్ల ఉదర సమస్యలు కూడా తొలిగిపోతాయని నిపుణులు తెలియజేస్తున్నారు.

అన్నం తిన్న వెంటనే...

నీరు మన శరీరానికి ఎంతో అవసరం. ఇది శరీరాన్ని హైడ్రేటగా ఉంచుతుంది. విధుల్లో నిమగ్నమైన శరీరానికి విధులోల్లో సాయపడుతుంది. అయితే భోజనం చేసిన వెంటనే నీరు తాగడంవల్ల అనారోగ్య సమస్యలు కలుగుతాయి. మొదటిగా జీర్ణక్రియపై ప్రభావం పడుతుంది. నీరు తాగడంవల్ల కడుపులో ఉన్న యాసిడ్ పలుచన అవుతుంది. ఇది ఆహారాన్ని జీర్ణం చేయడం కష్టంగా మారుస్తుంది.

దీని వల్ల గ్యాస్, అపానవాయువు, అజీర్ణం, మలబద్ధకం లాంటి సమస్యలు తలెత్తుతాయి. అందుకే ఆహారం తిన్నవెంటనే నీరు తాగకూడదని వైద్యులు సూచిస్తున్నారు.

ఆహారం జీర్ణం కావడానికి ఉదర ఆమ్లం, ఇతర జీర్ణ రసాలు అవసరం. తిన్నవెంటనే నీటిని తీసుకోవడంవల్ల ఈ రసాలు పలుచన అవుతాయి. తాగునీరు పోషకాల శోషణను తగ్గిస్తుంది. శరీరంలో బలహీనత, అలసట, ఇతర ఆరోగ్య సమస్యలను కలిగిస్తుంది. నీరు తాగడం వల్ల కడుపులో ఉండే ఆహారం, గాలి మధ్య ఉండే మిశ్రమం పలుచన అవుతుంది. దీనివల్ల కడుపులో గ్యాస్ ఏర్పడుతుంది. అపానవాయువు, నొప్పి, అసౌకర్యం వంటి సమస్యలు, అజీర్ణం, మలబద్ధకం ఏర్పడతాయి. కడుపులో చికాకు, పొక్కులు వంటి సమస్యలు వస్తాయి.

భోజనం చేసేటప్పుడు నీరు తాగడానికి దూరంగా ఉండాలి. చిన్న పిల్లలు అన్నం తినేటప్పుడు నీరు తీసుకోవచ్చు. అయితే పెద్దవారు మాత్రం కొన్ని విషయాలను గుర్తుంచుకోవాలి. ఆహారం జీర్ణం కావడానికి దాదాపు 2 గంటల సమయం పడుతుంది. అదే సమయంలో నీరు తాగడం వల్ల జీర్ణక్రియపై ప్రభావం చూపుతుందని ఆరోగ్య నిపుణులు భావిస్తున్నారు. ఆహారం తీసుకున్న 45 నుంచి 60 నిమిషాల తర్వాతే మంచినీరు తాగాలి. ఆహారం తినే అరగంట ముందు నీళ్లు తాగాలనే విషయాన్ని గుర్తుంచుకోండి.

శీతాకాలంలో గుండెపోటు కేసులు

పెరుగుతున్న కాలుష్యం మధ్య, రోగాలు ప్రజలను చుట్టుముట్టాయి. ఉష్ణోగ్రత పడిపోతున్నందున, వ్యాధులు పెరుగుతున్నాయి. ఇప్పుడు ఊపిరితిత్తులే కాకుండా చెడు గాలి కూడా మనుషుల గుండె, జీర్ణవ్యవస్థపై ప్రభావం చూపే పరిస్థితి నెలకొంది. ఒకవైపు చలి, మరోవైపు చెడు గాలి, ఈ రెండూ ఆరోగ్యంపై పెను ప్రభావం చూపుతున్నాయి.

ఈ మధ్యకాలంలో చలికాలంలో గుండెపోటు కేసులు పెరుగుతున్నాయి. దీనికి ప్రధాన కారణం చలిలో సిరలు మరింత కుంచించుకుపోవడం మరియు గట్టిపడటం. సిరలు వెచ్చగా మరియు చురుకుగా ఉండటానికి, రక్త ప్రవాహం పెరుగుతుంది, ఇది రక్తపోటును కూడా పెంచుతుంది. రక్తపోటు పెరిగినప్పుడు, గుండె ధమనులలో ఎక్కడైనా అడ్డంకులు ఏర్పడితే, గుండెపోటు ప్రమాదం పెరుగుతుంది. కొన్ని రోజులు మాత్రమే చలిగా ఉంది కానీ సాధారణ రోజులతో పోలిస్తే యువతలో గుండెపోటు కేసులు ఎక్కువయ్యాయి.

చలికాలంలో గుండె ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. కొద్దిపాటి అజాగ్రత్త వల్ల గుండె ఆరోగ్యం పాడవుతుంది. శారీరక శ్రమకు దూరంగా ఉండటం మరియు ఎక్కువ కాలం ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం ప్రమాదకరం. ఈ సీజన్‌లో గుండెపోటు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. చలికాలంలో గుండెపోటు వచ్చే ప్రమాదం గణనీయంగా పెరుగుతుందని నిపుణులు కూడా నమ్ముతున్నారు. జీవనశైలి మరియు ఆహారం సరిగ్గా లేని వారికి ఇది మరింత ప్రమాదకరం. చలికాలంలో గుండెపోటు రావడానికి గల కారణాలు మరియు నివారించే మార్గాల గురించి కార్డియాలజిస్ట్ నిపుణులు చెప్పిన విషయాలిలా ఉన్నాయి...

చలికాలంలో గుండెపోటు వచ్చే ప్రమాదం ఎందుకు ఉంది?

హార్ట్ స్పెషలిస్టుల ప్రకారం, చలికాలంలో ఉదయం పూట గుండెపోటు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. వాస్తవానికి, శీతాకాలంలో, శరీరంలోని రక్త నాళాలు తగ్గిపోతాయి, దీని కారణంగా రక్తం ప్రవహించే మార్గం గణనీయంగా తగ్గుతుంది. దీని కారణంగా, గుండెకు రక్తాన్ని పంప్ చేయడంలో సమస్య ఉంది, దీని కారణంగా రక్తపోటు పెరుగుతుంది. రక్తపోటు పెరగడం వల్ల గుండె కండరాలపై అధిక ఒత్తిడి పడుతుంది. దీని కారణంగా ఛాతీ నొప్పి పెరుగుతుంది. ఛాతీలో ఈ నొప్పిని అంజినా అంటారు. ఇది గుండెపోటు వంటి తీవ్రమైన పరిస్థితులకు కారణమవుతుంది.

గుండెపోటు ప్రమాదాన్ని ఎలా తగ్గించాలి

ఉదయాన్నే లేవకండి

చలికాలంలో ఉదయం చలి గణనీయంగా పెరుగుతుంది మరియు మంచం మీద శరీరం వెచ్చగా ఉంటుంది. అటువంటి పరిస్థితిలో, మీరు వెంటనే మంచం నుండి లేస్తే, శరీరంలోని రక్త నాళాలు వేగంగా కుంచించుకుపోతాయి. ఇప్పటికే గుండె సమస్య ఉన్నవారికి లేదా కుటుంబంలో ఎవరికైనా ఈ సమస్య ఉన్నవారికి దీని ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. కాబట్టి అలాంటి వారు జాగ్రత్తగా ఉండాలి.

ఉదయం నిద్రలేచిన తర్వాత కొంత సేపు కూర్చోండి

చలికాలంలో వెంటనే మంచం దిగి బయటకు వెళ్లడం ప్రమాదకరం. అందుకే ఉదయం నిద్రలేచిన తర్వాత మంచంపై కాసేపు కూర్చోవాలి. దీని తరువాత, మీరు మీ గదిలో నడవాలి. ఈ సమయంలో శరీరం పర్యావరణానికి అనుగుణంగా మారుతుంది. దీని వల్ల గుండెపోటు ముప్పును తగ్గించుకోవచ్చు.

గుండె జబ్బులతో బాధపడేవారు చలికాలంలో మరింత జాగ్రత్తగా ఉండాలి. గుండెపోటును నివారించడానికి, సరైన వెచ్చని బట్టలు ధరించాలి. ఉష్ణోగ్రత తక్కువగా ఉన్నప్పుడు ఉదయం మరియు రాత్రి ఇంటి నుండి బయటకు వెళ్లకూడదు. మీరు బయటకు వెళితే, సరైన దుస్తులు ధరించండి. శరీరాన్ని వెచ్చగా ఉంచుకోవడంలోపాటు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి.

మీరు మార్నింగ్ వాక్‌కి వెళ్లేటప్పుడు శ్రద్ధ వహించండి

ఉదయాన్నే నడవడం గుండె ఆరోగ్యానికి మంచిదని భావిస్తారు, అయితే చలికాలంలో ఉదయాన్నే నిద్రలేచి నడకకు వెళ్లడం ప్రమాదకరం. కాబట్టి చలికాలంలో తేలికపాటి సూర్యకాంతి తర్వాతే మార్నింగ్ వాక్ చేయాలి. ఇది గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది.

ప్రతిరోజూ 40 నిమిషాల్లో 4 కిలోమీటర్లు నడిస్తే గుండెపోటు వచ్చే ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చు. మీరు గుండె జబ్బుతో బాధపడుతున్నప్పటికీ, నడక మీకు ప్రయోజనకరంగా ఉంటుంది. అయితే, హృద్రోగులు జిమ్‌కు వెళ్లే ముందు డాక్టర్ సలహా తీసుకోవాలి.

ఎలా రక్షించాలి

ఈ సమయంలో రక్షణ కోసం ఎక్కువ నీరు తాగాలని, ఉప్పు వాడకాన్ని తగ్గించాలి. హైబీపీకి మందులు వాడుతున్నారంటే కచ్చితంగా వైద్యులను సంప్రదించి, సూర్యుడు ఉదయించినప్పుడే వాకింగ్ కు వెళ్లండి, పొగతాగకుండా, బాగా తిని, నవ్వుతూ ఉండండి.- జీవనశైలిలో మార్పులు చేసుకోండి అంటున్నారు వైద్యురాలు ప్రియ. మీరు మళ్లి జీవితాన్ని పొందలేరని గుర్తుంచుకోండి, మీ ఆహారాన్ని సమతుల్యంగా ఉంచండి, పిజ్జా-బర్గర్లు, చాట్-పకోడాలు, ధూమపానం లేదా మద్యం సేవించవద్దు. 30 ఏళ్ల తర్వాత మీ రక్తపోటును తనిఖీ చేసుకోండి.

ప్రతి రోజూ మీ వంటల్లో టమాటాను ఉపయోగిస్తున్నారా

టమాటాతో కేవలం రుచి మాత్రమే కాకుండా ఆరోగ్యం, అందాన్ని కూడా రెట్టింపు చేసుకోవచ్చు. టమాటా లేని కూరను ఊహించుకోలేం. సలాడ్స్ అయినా, కర్రీ అయినా టమాటా ఖచ్చితంగా ఉండాల్సిందే. టమాటాల్లో పోషకాలు చాలా ఎక్కువగా ఉంటాయి. టమాటాలను తీసుకోవడం వల్ల పలు రకాలా సమస్యల నుంచి జాగ్రత్త పడొచ్చు. కానీ ఏదైనా మితంగా తీసుకుంటేనే అందంగా, ఆరోగ్యంగా ఉంటాం. లేదంటే సైడ్ ఎఫెక్ట్స్ ఖచ్చితంగా ఉంటాయి. టమాటాల్లో ఎన్ని హెల్తీ బెనిఫిట్స్ ఉన్నా అతిగా తీసుకోవడం మాత్రం ఆరోగ్యానికి అస్సలు మంచిది కాదు. టమాటాలను ఎక్కువగా ఉపయోగించడం వల్ల అనేక సమస్యలు వస్తాయి. మరి అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం.

కీళ్ల నొప్పులు పెరుగుతాయి: కీళ్ల నొప్పులతో ఇబ్బంది పడేవారు టమాటాలకు దూరంగా ఉండటం చాలా మంచిది. వీటిని ఎక్కువగా తీసుకుంటే మాత్రం కీళ్ల నొప్పులు ఎక్కువ అవుతాయి. అంతే కాకుండా కీళ్లల్లో మంట, నొప్పిని కలిగిస్తూ ఉంటాయి. కీళ్ల నొప్పులతో ఇబ్బంది పడేవారు టమాటాలకు దూరంగా ఉంటేనే బెటర్.

కిడ్నీల్లో రాళ్లు ఏర్పడతాయి: టమాటాలను ఎక్కువగా తీసుకుంటే కిడ్నీల్లో రాళ్లు ఏర్పడే అవకాశం ఉంది. అలాగే కిడ్నీలో రాళ్ల సమస్యతో బాధ పడేవారు టమాటాలను తీసుకోకపోవడమే మంచిది. టమాటాల్లో పొటాషియం ఎక్కువగా ఉంటుంది. కాబట్టి వీటిని ఎక్కువగా తీసుకుంటే మూత్ర పిండాల్లో రాళ్లు ఏర్పడతాయి.

గుండెల్లో మంట: గ్యాస్, ఎసిడిటి సమస్యలతో ఇబ్బంది పడేవారు సైతం టమాటాలకు దూరంగా ఉండాలి. అలాగే వీటిని ఎక్కువగా తీసుకున్నా గుండెల్లో మంట, గ్యాస్, ఎసిడిటీ వంటి సమస్యలు తలెత్తుతాయి.

అలర్జీ సమస్యలు: టమాటాలు తినడం వల్ల అలర్జీ సమస్యలు, గొంతులో ఇన్ ఫెక్షన్స్ వంటి సమస్యలు వచ్చే అవకాశాలు ఉన్నాయి. అంతే కాకుండా టమాటాలను ఎక్కువగా తినడం వల్ల నోరు, నాలుక, ముఖంలో వాపు సమస్యలు వస్తాయి.

అధునాతనంగా పార్కుల పునరాభివృద్ధి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ నగరంలో ప్రజల జీవన మనుగడ దృష్ట్యా పర్యావరణహితపరమైన ఆహ్లాద మైన వాతావరణంతో విశాఖ నగరంలో గల పార్కులను పునరాభివృద్ధి పరచి అధునాతనంగా సుందరంగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని జివిఎంసి కమిషనర్ సిఎం. సాయికాంత్ వర్మ అన్నారు. గురువారం ఆయన జోన్-3 లోగల శివాజి పార్క్, ఎంవిపి సెక్టార్ 11 లో బృందావన్ పార్కులు అభివృద్ధి పనులను పరిశీలించారు.

ఈ సందర్భంగా శివాజి పార్కులో వాకింగ్ ట్రాక్‌ను, వాటర్ ఫౌంటెన్, జిమ్, యోగా ప్రదేశాలను, చిల్డ్రన్ ప్లే ఏరియా, టాయిలెట్స్ ఇతర మరమ్మత్తు పనులను పరిశీలించారు.ఈ పరిశీలనలో పార్కులో ఉన్న వాకర్సు కమిషనర్సు కలిసి శివాజి పార్కును అందంగా తీర్చిదిద్దునందుకు కృతజ్ఞతలు తెలిపారు. వాకింగ్ ట్రాక్‌లో చిన్న చిన్న మరమ్మత్తు పనులు చేపట్టినట్లయితే వాకర్సుకు మరింత సౌకర్యంగా ఉంటుందని కమిషనర్‌ను వాకర్ సభ్యులు కోరగా కమిషనర్ స్పందిస్తూ ప్రజల ఆహ్లాదం కోసమే పార్కు అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని, అందుకు తగిన విధంగా పార్కును పరిశుభ్రంగా ఉంచే బాధ్యత నివాస సంఘ సంక్షేమం సభ్యులు, కాలనీ వాసులపై ఉందని తెలిపారు. పార్కులో హౌస్ కీపింగ్, క్లీనింగ్ సరిగా లేనందున ఎంతమంది కార్మికులు ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్నారు, ఎంతమంది కార్మికులు అవసరం పడతారో తెలియజేయాలని డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ ఎం.దామోదర రావును ఆదేశించారు. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం పార్కును పరిశుభ్ర పరిచేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. టాయిలెట్స్ ఎప్పటికప్పుడు పరిశుభ్రపరచాలని, సందర్శకులకు డస్ట్ బిన్‌లను అందుబాటులో ఉంచాలన్నారు. క్యాంటీన్ మరమత్తులు పనులు త్వరగా పూర్తిచేసి వినియోగంలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. పార్కు వెలుపల వున్న ఖాళీ స్థలాన్ని పరిశీలించి సందర్శకుల యొక్క వాహనాలు పార్కు చేసుకునే విధంగా ఏర్పాటు చేయాలని, అలాగే పార్కులోని అన్ని పనులు త్వరితగతిన పూర్తిచేసి పార్కును వినియోగంలోకి తీసుకురావాలని పర్యవేక్షక ఇంజనీరు సత్యనారాయణ రాజును ఆదేశించారు.

అనంతరం ఎంవిపి కాలనీ సెక్టార్ 11 లో సుందరంగా తీర్చిదిద్దిన బృందావనం పార్కును పరిశీలించారు. ప్రస్తుతం ప్రతిరోజు ఉదయం, సాయంత్రం పరిశుభ్రపరచాలని, అక్కడ ఉన్న గోడలకు కర్టల్ పెయింటింగ్ పనులు పూర్తి చేయాలని, అలాగే ఎక్కువగా సీడనిచ్చే మొక్కలను వేయాలని పర్యవేక్షక ఇంజనీరు సత్యనారాయణ రాజు, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ ఎం.దామోదర రావును ఆదేశించారు. పార్కును నివాస సంక్షేమ సంఘం సభ్యులు అందంగా తీర్చిదించినందుకు కమిషనర్ కు కృతజ్ఞతలు తెలిపారు. పార్కును నివాసయోగర విద్యుత్ బిల్లు వస్తుందని దానిని నివాసిత విద్యుత్ కేటగిరిలోనికి మార్పు చేయాలని కోగా కమిషనర్ స్పందిస్తూ, ఈపీడీసీ ఎల్ వారితో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని జోనల్ కమిషనర్ విజయ లక్ష్మిని ఆదేశించారు. పార్కును పరిశుభ్రతతో పాటు, నీటి సరఫరాను జివిఎంసి కల్పిస్తుందని, పార్కు నిర్వహణ బాధ్యతలు మాత్రం నివాసిత సంక్షేమ సంఘ సభ్యులే నిర్వహించుకోవాలని కమిషనర్ వారికి సూచించారు.

ఈ కార్యక్రమంలో ఈఈ రత్నాకర్ రెడ్డి, ఏ.ఎమ్.హెచ్.ఓ సిహెచ్. సత్య నారాయణ, ఉప కార్యనిర్వాహక ఇంజనీరు శ్రీనివాస్, ఏ.ఈ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

శిక్షణతో పాటు దీర్ఘకాలిక ఉపాధి అవకాశాలే లక్ష్యంగా

'లీడింగ్ టువార్డ్స్ నెక్స్ట్ ఏజ్ ప్రోగ్రామ్స్'

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): యువతకు శిక్షణతో పాటు దీర్ఘకాలిక ఉపాధి అవకాశాలు కల్పించడం 'లీడింగ్ టువార్డ్స్ నెక్స్ట్ ఏజ్ ప్రోగ్రామ్స్' లక్ష్యమని స్కిల్స్ డెవలప్‌మెంట్ అండ్ ట్రైనింగ్ డిపార్ట్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్ సురేష్ కుమార్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీఎస్ఎస్డీసీ) ద్వారా ఈ కార్యక్రమాలను ప్లాన్ చేస్తోందన్నారు. ఈ ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రతిభను విప్లవాత్మకంగా మార్చగల సామర్థ్యాన్ని కలిగి ఉందన్నారు. భారతీయ కార్మిక మార్కెట్లో నైపుణ్యాల కొరతకు పరిష్కారంపదం దీని ఉద్దేశమన్నారు. ఇందులో భాగంగా, పరిశ్రమల డిమాండ్, గ్రామికశక్తి నైపుణ్యాల మధ్య అంతరాన్ని పూడ్చడం ముఖ్యమన్నారు. నైపుణ్యాల అభివృద్ధి, ఉపాధి రంగాల్లో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రగామిగా నిలపడం ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు.

ఇప్పటికే ఉన్న నైపుణ్యాభివృద్ధి విజయాలను, విజయానికి దారితీసే మారుతున్న వ్యూహాలను హైలైట్ చేయడం ఈ ఈవెంట్ లక్ష్యమన్నారు. ఇది అవకాశాలను విస్తృతం చేయడంలో ఉన్నత విద్య కీలకమైన ప్రాముఖ్యతను నొక్కి చెబుతుందన్నారు. సాఫ్ట్ స్కిల్స్, సెక్టార్-నిర్దిష్ట హార్డ్ స్కిల్స్, ఎంటర్‌ప్రెన్యూర్ మైండ్‌సెట్ ప్రాముఖ్యతను దీర్ఘకాలిక ఉపాధికి అవసరమైన బిల్డింగ్ బ్లాక్‌లుగా చెబుతుందన్నారు. 'లీడింగ్ టువార్డ్ నెక్స్ట్ ఏజ్ ప్రోగ్రామ్స్' కాన్సెప్ట్ ఆకాంక్షలను సాఫల్యాలుగా మార్చే మా నిబద్ధతను ప్రతిబింబిస్తుందన్నారు. నైపుణ్యాల అభివృద్ధి ద్వారా కెరీర్‌లను మాత్రమే కాకుండా సంపన్నమైన భవిష్యత్తును కూడా నిర్మిస్తామని తెలిపారు. సంపన్నమైన భవిష్యత్తు కలిగిన మారే అపరిమితమైన అవకాశాల ప్రపంచంలోకి మన పిల్లలను ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు.

ఉద్యోగ నిర్దిష్ట నైపుణ్యాలను సంపాదించడం ద్వారా నిరుద్యోగులకు మెరుగైన ప్లేస్‌మెంట్ అవకాశాలను సృష్టించడానికి ఆంధ్రప్రదేశ్ తన నైపుణ్య విధానాన్ని వ్యూహాత్మకంగా ఏకీకృతం చేసిందన్నారు. 2019లో, ప్రభుత్వం నైపుణ్యాల అభివృద్ధి, శిక్షణ విభాగం (ఏస్డీ & టీ) కింద అన్ని నైపుణ్యాలు, వృత్తి విద్యా విభాగాలను ఏకీకృతం చేస్తూ కొత్త సమీకృత నైపుణ్య అభివృద్ధి పర్యావరణ వ్యవస్థను ప్రారంభించిందన్నారు. వినియోగదారులకు దీర్ఘకాలిక, స్వల్పకాలిక వృత్తి, సాంకేతిక శిక్షణలను అందిస్తుందని తెలిపారు. ఈ విభాగం 14,42,134 మంది వ్యక్తులకు బోధించింది, 3,57,334 మందిని 20 విభిన్న పరిశ్రమలలో 98 కెరీర్ పాత్రలలో నిలిపిందని తెలిపారు.

నైపుణ్యాభివృద్ధిలో పెట్టుబడి పెట్టడం అనేది తక్షణ ఉపాధి అవసరాలను అధిగమించే వ్యూహాత్మక వనరుల కేటాయింపు అని ఆర్థిక మంత్రి బుగన్న రాజేంద్రనాథ్ అన్నారు. ఇది రాష్ట్ర భవిష్యత్తు ప్రాథమిక ప్రాధాన్యతలో పెట్టుబడి అన్నారు. నెక్స్ట్ ఏజ్ ప్రోగ్రామ్ అనేది స్థిరమైన ఆర్థిక అభివృద్ధి భవిష్యత్తు వైపు ఒక ముఖ్యమైన అడుగని తెలిపారు. యువత ఉద్యోగాలను కనుగొనడమే కాకుండా అవకాశాలను కూడా సృష్టిస్తుందన్నారు.

బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ

నక్కపల్లి, (విశాఖ సమాచారమ్): పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలం రాజయ్య పేట గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ అనే కార్యక్రమం క్లస్టర్ ఇన్‌చార్జ్ గింజల లక్ష్మణరావు, తెలుగు యువత మండల అధ్యక్షులు పిక్కి రాంబాబు ఆధ్వర్యంలో కొప్పెశెట్టి వెంకటేష్ ముఖ్యఅతిథిగా జరిగింది. గ్రామంలో సుమారుగా పంద ఇళ్ళు తిరిగి టిడిపి మేనిఫెస్టోను అందించి, దాని వివరాలు తెలిపారు. తల్లికి వందనం పేరుతో ప్రతి ఆడబిడ్డకే సంవత్సరానికి 15 వేల రూపాయలు చొప్పున, 18 సంవత్సరాల నిండిన స్త్రీలందరికీ నెలకి 1500 చొప్పున 3000 చొప్పున నిరుద్యోగ భృతి ఇస్తారని, వ్యవసాయం ఉన్న ప్రతి రైతుకి పెట్టుబడి నిధి కింద సంవత్సరానికి 20 వేల రూపాయలు ఇస్తారని, బీసీలను ముఖ్యంగా మత్స్యకారులను అన్ని రకాలుగా ఆదుకుంటూనని వెంకటేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజి

జిల్లాలో ఎక్కడ నుంచి ఎక్కడ వరకు అయినా స్త్రీలకు ఆర్టీసీ బస్సు ఫ్రీ అని, ప్రతి కుటుంబానికి సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తారని, అలాగే నిరుద్యోగ భృతి కింద ఉద్యోగం రానివారికి ఉద్యోగం వచ్చేవరకు ప్రతి నిరుద్యోగికి నెలకు సర్పంచ్ పిక్కి శ్రీనివాస్, గ్రామ టిడిపి అధ్యక్షులు పిక్కి గంగరాజు, మత్స్యకార నాయకులు కోదండరావు, వాసుపల్లి శివాజి, పిక్కి దేవుడు, ప్రసాదు, ముత్యాలు, తాతాజి, నల్లోడు, సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

దొంగతనాల నివారణకు లాక్డ్ హౌస్ మోనిటరింగ్ సిస్టం ఏర్పాటు చేసుకోండి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జిల్లా వ్యాప్తంగా దొంగతనాలను నివారించడానికి, అత్యా ధునిక సాంకేతిక పరిజ్ఞానం ఎల్ హెచ్ ఎం ఎస్ (లాక్డ్ హౌస్ మోనిటరింగ్ సిస్టం) వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ మురళీ కృష్ణ తెలిపారు.

ప్రజలు బయట ఊర్లకు వివిధ పనుల నిమిత్తం వెళ్లే వారు తమ విలువైన వస్తువులను కాపాడు కునేందుకు ఇంటిలో దొంగతనము జరగకుండా నివారించేందుకు లాక్డ్ హౌస్ మోనిటరింగ్ సిస్టం ను వినియోగించుకోవాలి జిల్లా ఎస్పీ తెలిపారు.

లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం యాప్ డౌన్ లోడ్ చేయుట, రిజిస్ట్రేషన్ చేయుట మరియు రిక్వెస్ట్ పోలీసు వాచ్‌ను ఆండ్రాయిడ్ మొబైల్ ఉపయోగించి చేయు విధానము.

ఇది ఒక మొబైల్ యాప్. దీని పేరు LHMS(locked house monitoring system) AP POLICE.

దీనిని ఆండ్రాయిడ్ యూజర్స్ గూగుల్ ప్లే స్టోర్ నుండి, ఐఫోన్ యూజర్స్ యాపిల్ యాప్ స్టోర్ నుండి ఉచితంగా డౌన్లోడ్ చేసుకోవచ్చు.

యాప్‌లో వినియోగదారులు ముందుగా తమ పేరు, మొబైల్ నంబరు, చిరునామా వివరాలు అందించి యాప్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. ఇట్టి రిజిస్ట్రేషన్‌ని ఇంటి వద్దనే ఉండి చేస్తే ఆటోమేటిక్‌గా ఇంటి లాంగిట్ లాంగిట్యూడ్ లాటిట్యూడ్ కూడా పోలీసు వారి వద్ద నమోదు అవుతాయి. వెంటనే వారి మొబైల్‌కు ఓటిపి వస్తుంది. దానిని నమోదు చేయగానే మీరు ఒక వినియోగదారునిగా పోలీసు వద్ద నమోదు అయినట్టు వినియోగదారునికి ఒక రిజిస్ట్రేషన్ నంబరు కూడా వస్తుంది.

ఆ రిజిస్ట్రేషన్ నెంబర్‌ను ఉపయోగించి మీరు ఎప్పుడైనా ఇంటికి తాళం వేసి బయటకు వెళుతున్నట్లయితే ఎల్ హెచ్ ఎం ఎస్ ఏపీ పోలీస్ యాప్ లో రిక్వెస్ట్ పోలీసు వాచ్ లో ఫలానా తేది నుండి ఎన్ని రోజులు ఊరు వెళ్తున్నారో వివరాలు నమోదు చేసి సబ్మిట్ చెయ్యాలి.

ఆండ్రాయిడ్ ఫోను అపరేట్ చేయలేని వినియోగదారులు మరియు ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్ అపరేట్ చేయలేని వారు ఎల్ హెచ్ ఎం ఎస్ ఫోన్ నెంబరు 93469 12724 కు ఫోన్ చేసి తెలియజేసిన యెడల వెంటనే వినియోగదారుల ఇంటికి పోలీసు వారు ఎల్‌హెచ్ఎంఎస్ కెమేరా అమర్చబడును. కెమెరాను పోలీస్ కంట్రోల్ రూమ్ కు అనుసంధానిస్తారు, అప్పటి నుండి మీ ఇల్లు పోలీసు నిఘాలో ఉంచబడుతుంది.

అట్టి ఇంటిలో ఎవరైనా దొంగ ప్రవేశిస్తే కెమెరా పనిచేయడం ప్రారంభించి ఫొటోలు, లైవ్ వీడియో ను పోలీసు కంట్రోల్ రూముకి పంపుతుంది మరియు కంట్రోల్ రూము లో ఒక అలారం కూడా మ్రోగుతుంది. .కంట్రోల్ రూమ్ లో వారు అట్టి విషయాన్ని సంబంధిత పోలీసు స్టేషన్ పెట్రోలింగ్ సిబ్బందికి తెలియజేయగా నిమిషాల వ్యవధిలో వారు ఆ ఇంటికి వెళ్లి అట్టి దొంగతనాన్ని నివారించడం, దొంగను పట్టుకోవడం జరుగుతుంది.ఈ సౌకర్యం పూర్తిగా ఉచితము . కావున అనకాపల్లి జిల్లా ప్రజలు ఈ పోలీసు సేవలను వినియోగించుకొని తమ యొక్క విలువైన సామాగ్రిని భద్రంగా ఉంచుకోవాలని, ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వి. మురళీ కృష్ణ తెలియజేశారు.

మీరోసారి చంద్రబాబు, పురందేశ్వరిలపై విజయసాయి విమర్శలు

టీడీపీ అధినేత చంద్రబాబు, ఏపీ బీజేపీ చీఫ్ పురందేశ్వరిపై వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి తన విమర్శల దాడిని కొనసాగిస్తున్నారు.

అప్పట్లో కేవలం సుబ్బరామిరెడ్డి ఇంటికి ఎన్టీఆర్, లక్ష్మీపార్వతి భోజనానికి వెళితేనే టీడీపీని కాంగ్రెస్‌లో కలిపేస్తున్నారంటూ చంద్రబాబు, పురందేశ్వరి ప్రచారం చేశారని విజయసాయి వెల్లడించారు. తెలుగు వాడన్న ఉద్దేశంతో పీవీ నరసింహారావుకు ఎన్టీఆర్ అనుకూలంగా మాట్లాడితే తట్టుకోలేకపోయారని తెలిపారు.

మరి ఇప్పుడు తెలంగాణలోనూ, ఏపీలోనూ కాంగ్రెస్‌తో మీరిద్దరూ ఎలా అంటకాగుతున్నారు బాబు, చెల్లెమ్మా? అంటూ నిలదీశారు. కాంగ్రెస్‌లో కలిసిపోయారా? అంటూ ప్రశ్నించారు. అంతకన్నా బంగాళాఖాతంలో కలపడం బెటర్ కదా! అంటూ విమర్శించారు.

రోడ్డు భద్రతా నియమాలపై విద్యార్థులతో అవగాహన ర్యాలీ

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): ట్రాఫిక్ నియమాలపై విద్యార్థులతో పాటుగా వాహనదారులు, పాదచారులు కూడా అవగాహన కలిగి ఉండాలని యలమంచిలి సర్కిల్ ఇన్స్పెక్టర్ షేక్ గఫూర్ సూచించారు. గురువారం యలమంచిలి పట్టణంలోని స్థానిక శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులతో కలిసి ట్రాఫిక్ ఎస్సై డి.ఈశ్వరరావు అధ్వర్యంలో కొక్కిరాపల్లి బ్రిడ్జ్ వద్ద నుంచి దిమిలి రోడ్ జంక్షన్ వరకు పలు రోడ్డు భద్రత నియమాలపై నినాదాలు చేస్తూ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ చదువుకునే వయస్సులోనే ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన ఎంతో అవసరమన్నారు. లైసెన్స్ లేకపోవడం,ట్రిపుల్ రైడింగ్,రాంగ్ రూట్‌లో డ్రైవింగ్‌లు చేయడం వల్ల వారికే కాకుండా ఇతరులకు కూడా ప్రమాదకరంగా మారుతున్నారని అన్నారు. మైనర్లకు వాహనాలు ఇచ్చిన వారిపై తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. వాహనం నడిపేటప్పుడు సెల్ ఫోన్‌తో మాట్లాడితే ఆటోమేటిక్‌గా సీసీ కెమెరాలు నమోదు అవుతుందని, వాటిని పరిశీలించి జరిమానా విధిస్తామన్నారు. ఈ విషయాన్ని ప్రతి వాహనదారులు గమనించి రోడ్డు భద్రతా నియమాలు పాటించాలన్నారు. సరైన పత్రాలు లేని వాహనాలను పోలీస్ స్టేషన్‌కు తరలిస్తామని హెచ్చరించారు. నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడపకూడదని, ఓవర్ స్పీడ్ తగ్గించాలని, ఏదైనా ప్రమాదం జరిగితే జీవితాలు కోల్పోవాల్సి వస్తుందని పేర్కొన్నారు. మద్యం సేవించి,సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం ప్రమాదమని ఆటోడ్రైవర్లతో అన్నారు. వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని, రోడ్డు మీద తిరిగే ప్రతీ వాహనానికి ఇన్సూరెన్స్, ఆర్సీ రికార్డులు తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. అనంతరం రోడ్డుపై ప్రయాణిస్తున్న వాహనదారులు తమ ప్రయాణాన్ని జాగ్రత్గా సాగించాలంటూ గులాబీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రికేష్ దాస్, పాఠశాల సిబ్బంది, ఆటోడ్రైవర్లు, ద్విచక్ర వాహనదారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కాకినాడలో వివిధ స్థాయీ సంఘ సమావేశాలు

కాకినాడ, (విశాఖ సమాచారమ్): జిల్లా ప్రజా పరిషత్ తూర్పుగోదావరి జిల్లా, కాకినాడ నందు జిల్లా ప్రజా పరిషత్ స్థాయీ సంఘ సమావేశములు జిల్లా ప్రజా పరిషత్ అధ్యక్షులు విప్పర్తి వేణుగోపాల రావు అధ్యక్షతన 1,2,4 మరియు 7 స్థాయి సంఘములు, 3వ స్థాయి సంఘ సమావేశము, స్థాయి సంఘ ఛైర్ పర్సన్ మరియు వైస్ ఛైర్ పర్సన్ బుర్రా అనుబాబు అధ్యక్షతన, 5వ స్థాయి సంఘ సమావేశము స్థాయి సంఘ ఛైర్ పర్సన్ మరియు జడ్.పి.టి.సి సభ్యులు రొంగల పద్మావతి అధ్యక్షతన మరియు 6వ స్థాయి సంఘ సమావేశము స్థాయి సంఘ ఛైర్ పర్సన్ మరియు జిల్లా పరిషత్ వైస్ ఛైర్ పర్సన్ మేరుగు పద్మలత అధ్యక్షతన ఉదయం 10.30 గం.ల నుండి మధ్యాహ్నం 1.30 గం.ల వరకు నిర్వహించారు. సదరు సమావేశములకు ఆయా స్థాయీ సంఘములలో సభ్యులైన అందరు జెడ్.పి.టి.సి.సభ్యులు, శాశ్వత ఆహ్వానితులు యితర జిల్లా అధికారులు, ఆయా శాఖలకు చెందిన అధికారులు హాజరైయ్యారు. సదరు సమావేశము లందు వివిధ అంశములు చర్చించి ఆమోదించారు.

మొదటగా జిల్లా ప్రజా పరిషత్ ఛైర్మన్ విప్పర్తి వేణు గోపాల రావు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో గల వివిధ అభివృద్ధి పథకాలపై సమీక్ష నిర్వహించి ఆర్థిక, ప్రణాళిక, గ్రామీణాభివృద్ధి, రహదారులు, విద్య, వైద్య, గ్రామీణ నీటి సరఫరా, పారిశుధ్యం, జగనన్న స్వచ్ఛ సంకల్పం, జాతీయ ఉపాధి హామీ పథకం, హౌసింగ్, విద్యుత్, గ్రామీణ అభివృద్ధి తదితర అంశాలలో ఇప్పటివరకు జరిగిన పురోగతి, కొత్తగా ప్రతిపాదించిన పనుల వివరాలపై సంబంధిత అధికారులతో చర్చించారు. అనంతరం వేణుగోపాలరావు మీడియాతో మాట్లాడుతూ ఏడు స్థాయి సంఘాల సమావేశాలు ఆయా సంఘాల ఛైర్‌పర్సన్ అధ్యక్షతన జరిగాయని తెలిపారు. సంఘాల సభ్యులు, అధికారులతో వివిధ అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. అదే విధంగా ప్రస్తుతము రాబోవు తుఫానుల కారణంగా పంటలు దెబ్బ తినకుండా తగు జాగ్రత్తలు తీసుకునేలా వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే సీజనల్ వ్యాధులపై వైద్యాధికారులు అప్రమత్తతతో వ్యవహరించి గ్రామ స్థాయిలో పారిశుధ్య కార్యక్రమాలు పటిష్టంగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రహదారులు, పంచాయతీరాజ్, వ్యవసాయం, విద్యా, సంక్షేమం తదితర అంశాలపై చర్చించి, సభ్యులు తీర్మానాలు చేశారన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో వ్యవహరిస్తూ అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను అమలుచేయనున్నట్లు వేణు గోపాల రావు తెలిపారు.

స్త్రీ మరియు శిశు సంక్షేమంపై 5వ స్థాయీ సంఘం ఛైర్మన్ రొంగల పద్మావతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో అంగన్వాడీ భవనాల నిర్మాణం, చిన్నారులకు పౌష్టికాహారం సరఫరా, నాణ్యత తదితర అంశాలపై సభ్యులు, ఐసీడీఎస్ అధికారులతో కలిసి చర్చించారు.

వ్యవసాయ స్థాయీ సంఘం (3వ) ఛైర్మన్ బుర్రా అనుబాబుగారు అధ్యక్షతన జరిగిన సమావేశంలో వ్యవసాయ శాఖకు సంబంధించిన అంశాలపై చర్చించారు. జిల్లాలో వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు కల్పిస్తున్న సదుపాయాలు, ఇతర అంశాలను వ్యవసాయ శాఖ అధికారి సభ్యులకు వివరించారు. తదుపరి రైతులందరుకు ఈ-క్రాప్ బుకింగ్, కౌలు రైతు కార్డు, రైతు భరోసా కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు.

సాంఘిక సంక్షేమం (6వ) స్థాయీ సంఘం సమావేశం మేరుగు పద్మలత అధ్యక్షతన జరిగిన సమావేశంలో సాంఘిక, గిరిజన సంక్షేమం, వెనుకబడిన తరగతులు, మైనారిటీ, యువజన సర్వీసులుబీ ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ విభాగాల్లో అమలవుతున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలను సంబంధిత శాఖల అధికారులతో సభ్యులు చర్చించారు.

ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈవో ఎ.రమణారెడ్డి, ఆయా జిల్లాల వివిధ శాఖల అధికారులు పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, ట్రాన్స్ కో, ఇరిగేషన్ ఆర్ & బి మరియు హౌసింగ్ తదితర శాఖల ఇంజనీర్లు ఇతర సంక్షేమ శాఖల అధికారులు మరియు జిల్లా ప్రజా పరిషత్ పరిపాలనాధికారులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

నేడు ప్రపంచ ఎయిడ్స్ దినం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఈ రోజు డా.పి.జగదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, విశాఖపట్నం వారి అధ్యక్షతన, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, విశాఖపట్నం వారి కార్యాలయంలో పత్రికా విలేకరులతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో డా. పి.జగదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి మాట్లాడుతూ ప్రపంచ ఎయిడ్స్ దినం 01.12.2023న జరుగు సందర్భంగా పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం నినాదం "సంఘాలను నడిపించనివ్వండి". ప్రపంచ ఎయిడ్స్ దినం మొదటి సరిగా 1988 సంవత్సరంలో డిసెంబర్ 01 న 189 దేశాలు జరుపుకోవడం జరిగింది. ఇది 35 వ ప్రపంచ ఎయిడ్స్ దినం.

ప్రపంచ వ్యాప్తంగా 38 మిలియన్ల ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు ఉండగా, ఇండియా లో 23 లక్షలు, ఆంధ్ర ప్రదేశ్ లో 04 లక్షల మంది ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు జీవించుచున్నారు. అసురక్షితమైన లైంగిక సంబందాల ద్వారా వ్యాధి సోకిన వారు సుమారు 91%, 90% వ్యాధి కలిగిన వారు 15-49 సంవత్సరముల వారు కలరు. విశాఖ జిల్లా ఎయిడ్స్ నియంత్రణ, నివారణ సంస్థ ఆధారంగా 2016-2017 నుండి 2023 వరకు 0.01% తగ్గుదల కలదు. జిల్లాలో HIV +ve 0.91 కలవారు గలరు. వారు HIV ట్రీట్మెంట్ పొందుచున్నారు. గర్భిణీ స్త్రీలు HIV పరీక్షలు చేయించుకున్నవారు 45,802 మంది, పాజిటివ్ తో ప్రసవాలు చేసినవారు 31 మంది, HIV తో TB కలవారు 36 మంది, 366 మంది పిల్లల్లో HIV ART మందులు వాడుతున్నారు.

గర్భిణీ స్త్రీలలో HIV సోకినవారు 2014 లో 0.20% ఉండగా తదుపరి తొమ్మిది సంవత్సరాలలో అంటే 2023 నాటికి 0.04% కి తగ్గిందని డా.పూర్ణేంద్ర బాబు తెలియచేశారు. HIV జిల్లా వారిగా అంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 6 వ స్థానంలో ఉందని డా.పి.జగదీశ్వర రావు వారు తెలియచేసారు మరియు పత్రికా విలేకరులందరూ కూడా 01.12.2023న ఉదయం కలెక్టర్ ఆఫీస్ వద్ద జరిగే ర్యాలీకి హాజరవ్వాలని తదుపరి జిల్లా పరిషత్ కార్యాలయంలో జరిగే సమావేశానికి హాజరవ్వాలని కోరారు.

లూపిన్ ఫార్మా కంపెనీ వారు ఒక లక్ష రూపాయలు ఖరీదు చేసే మందులు అందచేసారు.

ఈ వ్యాధికి వ్యతిరేకంగా పోరాటం సాగించాలని, అసమానతలను తొలగించాలని, వివాహేతర సంబందాలు పెట్టుకోకూడదని తెలియచేసారు.

ఈ సమావేశంలో డా. పూర్ణేంద్ర బాబు, DALTO, బి.నాగేశ్వర రావు, డెమో శైలజ, DPM సయ్యద్ బేగం, బడ్జి, నాగభూషణం, MPHEO మరియు ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

మానవ హక్కుల అవగాహన సమావేశాలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): డిసెంబర్ 10వ తేదీన ఐక్యరాజ్య సమితి ఆదేశాల మేరకు ప్రపంచ వ్యాప్తంగా ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం జరుపుకుంటారు. ఈ సందర్భాన్ని ప్రస్కరించుకొని మానవ హక్కుల గురించి అవగాహన కల్పించాలని బి వి ఫౌండేషన్ ఫర్ పీస్ అండ్ హార్మొనీ మరియు ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఫర్ రిలిజియస్ ఫ్రీడమ్ సంస్థల ఆధ్వర్యంలో డిసెంబర్ 8 నుంచి 10 వరకు మానవ హక్కుల అవగాహన సమావేశాలు నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన గోడ పత్రికను గురువారం ఉదయం ఎం.వి.పి కాలనీలో గల ఎస్వివిపి డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ జగదీశ్వర రావు మరియు సంస్థ వైస్ చైర్మన్ నరవ ప్రకాశ రావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. నరవ ప్రకాశ రావు మాట్లాడుతూ డిసెంబర్ 8న డాక్టర్ వి.ఎస్ కృష్ణ డిగ్రీ కళాశాలలో, 9న ఎం.వి.పి కాలనీలో గల ఎస్వివిపి డిగ్రీ కళాశాలలోను మరియు 10న డాక్టర్ ఎల్బి కాలేజ్ ప్రాంగణంలో గల గాంధీ సెంటర్ సెమినార్ హాల్లోను సమావేశాలు నిర్వహించి మానవ హక్కుల అంశం పై అవగాహన కల్పించనున్నారు.

ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్. ఆఫీసర్ డాక్టర్ అప్పారావు, ఎన్సిసి ఆఫీసర్ ఉషా కుమారి, డాక్టర్ బాబ్జి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

క్లాసిఫైడ్స్ ప్రకటనల కొరకు సంప్రదించండి
8008767633,
7981904385

సీత రాముల దేవాలయానికి విరాళాలు

రావికమతం, (విశాఖ సమాచారమ్): మండలంలో తట్టబంద పంచాయతీ బలిజపాలెం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న సీతారాముల దేవాలయ నిర్మాణానికి విశాఖపట్నంకి చెందిన సుంకర భాస్కరరావు ఒక లక్షా 16 వేల రూపాయలు, ఇదే పంచాయతీకి చెందిన కసిరెడ్డిపాలెం గ్రామస్తులు టిడిపి సీనియర్ నాయకులు దాట్ల సుదర్శన్ రాజు 50వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారని గ్రామ సర్పంచ్ గోకివాడ రమణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బలిజపాలెం గ్రామంలో నూతనంగా భారీ ఎత్తున విరాళాలు సేకరించి సీతారాముల దేవాలయం నిర్మాణానికి ప్రజలందరూ ఏకస్తులై పనిచేస్తున్నారని తెలిపారు. ఈ దిశగా తమకు తెలిసిన ఉన్నత స్థాయి వ్యక్తులతో మాట్లాడి సహాయ సహకారులను అందించాలని కోరగా వారు కూడా సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలిపారు.

బలభద్రపురం విద్యార్థికి ప్రతిభా పురస్కారం

బిక్కవోలు, (విశాఖ సమాచారమ్): తూ. గో. జిల్లా బిక్కవోలు మండలం బలభద్రపురంకు చెందిన కొవ్వూరి రామారెడ్డి కుమారుడు వేద సాకేత్ రెడ్డికి పంజాబ్ యూనివర్సిటీ లక్ష రూపాయల ప్రతిభా పురస్కారాన్ని అందజేసింది.

వివరాల్లోకి వెళితే, ఇంటర్ మీడియట్ విజయవాడ చైతన్య కాలేజిలో అత్యున్నత మార్కులతో ఉత్తీర్ణుడైన సాకేత్ రెడ్డి పంజాబ్ లోని జలంధర్ లోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (NIT)లో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు! కాగా, ఇంటర్మీడియట్ అయిన తరువాత వివిధ యూనివర్సిటీలు నిర్వహించిన ప్రవేశ పరీక్షలు వ్రాసిన సాకేత్ పంజాబ్ లోని లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీ నిర్వహించిన పరీక్ష కూడా వ్రాయడం జరిగింది.

సుమారు 2లక్షల మంది హాజరైన ఆ పరీక్షలో 64వ ర్యాంక్ సాధించిన సాకేత్ ప్రతిభకు గుర్తింపుగా ఆ యూనివర్సిటీ లక్ష రూపాయిల రివార్డ్‌ను ప్రకటించింది. యూనివర్సిటీలో నిర్వహించిన ఒక కార్యక్రమంలో సాకేత్‌కు రాజ్యసభ సభ్యుడైన డాక్టర్ అశోక్ కుమార్ మిట్టల్ చేతుల మీదుగా నగదు బహుమతిని అందించగా, విద్యార్థి ప్రతిభను పలువురు కొనియాడారు.

పంజాబ్ రాష్ట్రంలో తమ కుమారుడు సాధించిన ఈ ప్రతిభా పురస్కారానికి తల్లిదండ్రులు రామారెడ్డి, చంద్రకళలు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

వరిలో యాజమాన్య పద్ధతులు కీలకం

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం తెగుళ్ల విభాగ శాస్త్రవేత్త డాక్టర్ వి. చంద్ర శేఖర్ ఆధ్వర్యంలో గురువారం కొక్కిరాపల్లి వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త డాక్టర్ ఏబీయం శిరీష, వ్యవసాయ పరిశోధన స్థానం అనకాపల్లి శాస్త్రవేత్త డాక్టర్ వి.రాజేంద్రప్రసాద్, అనకాపల్లి అగ్రికల్చర్ ఆఫీసర్ తులసి, యలమంచిలి వ్యవసాయ ఉప సంచాలకులు రవి ప్రకాష్‌లు కలిసి మండలంలో యలమంచిలి, సోమలింగ పాలెం, గొల్లగుంట గ్రామాలలో వరి పొలాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరి పొలంలో సుడి దోమ ఆశించిన పొలంలో లీటర్ నీటికి పైమెట్రిజిన్ 0.6 గ్రాములు, వరిలో సన్నటి గొధుమ మచ్చ తెగులు ఆశించిన పొలంలో కార్బన్డజిలంను పిచికారి చేయాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు అభ్యుదయ రైతులతో పాటుగా గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారులు ఏ ఈ ఓ దేవుడు, లలిత, ప్రవీణ పాల్గొన్నారు.

శతశాతం హామీలను అమలు చేశాం

విజయనగరం: శతశాతం హామీలను అమలు చేయడం ద్వారా, ప్రజలకు ఇచ్చిన మాటను ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి నిలబెట్టుకున్నారని రాష్ట్ర శాసనసభ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి కొనియాడారు. అన్ని వర్గాల అభ్యున్నతే ముఖ్యమంత్రి ధ్యేయమని ఆయన స్పష్టం చేశారు. మండలంలోని దుప్పాడ గ్రామంలో కొత్తగా నిర్మించిన సచివాలయం, వైఎస్ఆర్ విలేజ్ క్లినిక్ భవనాలను ఆయన గురువారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కోలగట్ల మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు వచ్చే జనవరి నెల నుంచి అవ్వ తాతలకు ఇచ్చే పెన్షన్ ని 3 వేలకు పెరుగుతోందని చెప్పారు. ముఖ్యమంత్రి తన పాదయాత్రలో అక్కాచెల్లెమ్మలకు ఇచ్చిన హామీ మేరకు, నాలుగో విడత వైఎస్ఆర్ ఆసరా, వైఎస్ఆర్ చేయూత పథకాల ద్వారా వారి ఖాతాల్లోకి డబ్బు జమ చేసి తన మాటను పూర్తిగా నిలబెట్టుకుంటున్నారని చెప్పారు. మన ప్రాంతం అభివృద్ధి కావాలన్నా, సంక్షేమ ఫలాలు అందరికీ అందాలన్నా, ప్రజలంతా ముఖ్యమంత్రికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. విజయనగరం పట్టణాన్ని అతి సుందరంగా తీర్చిదిద్దామని తెలిపారు. పట్టణంలో ప్రధాన రోడ్లను విస్తరించి, లైటింగ్ సదుపాయాన్ని ఏర్పాటు చేశామని, జంక్షన్లను అభివృద్ధి చేశామని చెప్పారు. వీటిపై మాజీ కేంద్ర మంత్రి అశోక్ గజపతి రాజు చేసిన వ్యాఖ్యలను ఖండించారు. సుదీర్ఘ కాలంగా విజయనగరం ప్రాంత ప్రజలు అశోక్ గజపతిరాజుకు అధికారాన్ని ఇచ్చినప్పటికీ, ఆయన ఈ ప్రాంతానికి గాని, ఈ జిల్లా గాని చెప్పుకోదగ్గ పని ఒకటి కూడా లేదని విమర్శించారు. దుప్పాడ గ్రామంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు.

జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ, గాంధీజీ కలల కన్నా గ్రామ స్వరాజ్యాన్ని సాకారం చేస్తూ రాష్ట్రంలో సచివాలయ వ్యవస్థను ముఖ్యమంత్రి ప్రవేశ పెట్టారని అన్నారు. ప్రతి గ్రామంలో గ్రామ సచివాలయ వ్యవస్థ, వాలంటీర్ వ్యవస్థను అందుబాటులోకి తెచ్చి నేరుగా సంక్షేమ ఫలాలను ప్రజలకు అందించడం జరుగుతోందని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అవినీతి రహితంగా, నేరుగా లబ్ధిదారుల యొక్క ఖాతాలోకి జమ చేస్తూ రాష్ట్రంలో సువరిపాలన సాగిస్తున్నారని అన్నారు. ఈ నాలుగున్నర సంవత్సరాలలో ఒక్క దుప్పాడ గ్రామంలోనే వివిధ సంక్షేమ కార్యక్రమాల క్రింద సుమారు రూ.22 కోట్ల నగదును నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి జమ చేయడం జరిగిందని తెలిపారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలన్న లక్ష్యంతో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసిన ఘనత సిఎంకే దక్కిందని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో మాజీ డిసిఎంఎస్ అధ్యక్షులు కెవి సూర్యనారాయణ రాజు, ఎంపీపీ మామిడి అప్పలనాయుడు, జడ్పిటిసి కెల్ల శ్రీనివాసరావు, ఏఎంసీ చైర్మన్ నడిపేనా శశి భార్గవి, ఎంపిడిఓ గంటా వెంకటరావు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, మండలంలో గల ప్రజా ప్రతినిధులు, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అందుకే ఆ సినిమా ఫ్లాప్ అయింది: దర్శకుడు విక్రమ్ కుమార్

విక్రమ్ కుమార్ దర్శకత్వంలో చైతూ హీరోగా చేసిన 'థ్యాంక్యూ' సినిమా, క్రితం ఏడాది జులైలో థియేటర్స్‌కి వచ్చింది. దిల్ రాజు నిర్మించిన ఈ సినిమాలో, రాశి ఖన్నా, మాళవిక నాయర్, అవికా గోర్ నటించారు. తమన్ సంగీతాన్ని సమకూర్చిన ఈ సినిమా, ఆడియన్స్‌ను ఆకట్టుకోలేకపోయింది.

ఆ సినిమా ఫ్లాప్ కావడం గురించి తాజా ఇంటర్వ్యూలో విక్రమ్ కుమార్ ప్రస్తావించారు. కరోనా ఉధృతంగా ఉన్న సమయంలో, లాక్ డౌన్ నడుస్తున్న సమయంలో ఈ కథ పుట్టింది. ఆ రోజున ఉన్న పరిస్థితులను చూసుకుంటే, డబ్బు, పేరు, హోదా ఏవీ ఒక మనిషిని కాపాడలేవని అర్థమైంది. అందువలన అనుభూతి ప్రధానంగా కృతజ్ఞతతో బ్రతకాలని గ్రహించాను. అలా పుట్టిన ఆలోచనలో నుంచి ఆ సినిమా రూపుదిద్దుకుంది" అన్నారు.

"కరోనా సమయంలో చాలా మంది మైండ్ సెట్ మారిపోయింది. చాలామంది డబ్బు ప్రధానం కాదు అన్నట్లుగా, నా మదిరిగానే ఆలోచించారు. జీవితం చాలా చిన్నది, ఈ ప్రయాణంలో మనకి సహకరించినవారికి థ్యాంక్స్ చెప్పుకోవడంలో ఆనందం ఉందని భావించారు. అయితే ఈ సినిమా విడుదలయ్యే సమయానికి కరోనా ప్రభావం పూర్తిగా పోయింది. ప్రజల మైండ్ సెట్ కూడా మారిపోయింది. అందువలన ఆ సినిమాలోని ఎమోషన్స్ కనెక్ట్ కాలేదు" అని చెప్పారు.

Sugar Free
Fitearly
నడివయస్కులకు దివ్య శక్తి
ఫిట్ ఎర్లీ
थकावट से सत्वर उपसमन
फिट एर्ली

వివిధ వృత్తి, ఉద్యోగాలలో అలసటకు లోనై నీరసించి పోతున్నారా?
మందులు మింగలేక, చక్కెరతో కూడిన ఎనర్జీ బూస్టర్లు సేవించలేకపోతున్నారా?
దిగులు చెందకండి.
"ఫిట్ ఎర్లీ" మిమ్మల్ని నిరంతరం శక్తివంతం గాను, ఉత్సాహవంతంగాను ఉంచుతుంది.

సోయప్రోటీన్, వే ప్రోటీన్, బ్రాహ్మి, హరితకి, సీ భక్తారస్, శొంఠి, తులసి, అశ్వగంధ

తదితర హిమాలయముల నుండి సేకరించిన విశిష్ట వన మూలిక సమ్మిశితమైన "ఫిట్ ఎర్లీ" విశిష్టానుభవం గల పరిశోధకులచే రూపొందించబడింది. అంతేకాక ప్రఖ్యాత వైద్యరంగ పరిశోధన శాలలో అన్ని విధములుగా పరీక్షించబడి సంతృప్తి కరమైన ఫలితాలను ప్రకటించుకోబడిన ఉపాహారం

ఆంధ్రప్రదేశ్‌లో డీలర్‌షిప్ వివరాలకు సంప్రదించండి
ఎస్.వీరభద్రరావు : సెల్: 8247526179
ఈ-మెయిల్: surampudi43@gmail.com

HERBINDO LABS PRIVATE LIMITED
HEALTH AND HAPPINESS
Compli

HERBINDO LABS PVT LTD.
2-2-642/1/1/1A, Sadguru Krupa, Street No 16,
Amberpet, Hyderabad - 500013, Telangana, India
E-Mail: herbindolabs@gmail.com
Mob: +91 9704885252
GSTN: 36AAECH6684G1ZA
CIN: U24100TG2018PTC127052

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Pardwada : Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Araku : Cell: 94401 84106,
VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676